
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 14 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 284 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH








## పరిపాలన దక్షకుడిగా రామకృష్ణారావు

– సీఎం రేవంత్ రెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, బ్యూరో 13:

2 లో..

## లోక్ సభ నియోజక వర్గాల డీలిమిటేషన్ తో

# దక్షిణాది రాష్ట్రాలకు నష్టం

- ఢిల్లీ లో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన డీఎంకే ఎంపీ ప్రతినిధి బృందం
- ఈ నెల 22 న చైన్నై లో సీఎం స్టాలిన్ నిర్వహించే సమావేశంలో పాల్గొనాలని రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు
- పార్టీ అధిష్టానం తో మాట్లాడినంతరం నిర్ణయం అని చెప్పిన రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:

సరైన విధానాలు లేకుండా లోక్‌సభ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పునరుద్ఘటించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా తలపెట్టిన డీలిమిటేషన్ ఎత్తుగడకు వ్యతిరేకంగా అవసరమైతే జాతీయ స్థాయిలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. తమిళనాడు మంత్రి కేఎన్ నెహ్రూ ఆధ్వర్యంలో, ఎంపీలు కనిమొళి , ఎ.రాజా

2 లో..

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

హైదరాబాద్,మార్చి 13( వెలుతురు):

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు.



కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్

2 లో..

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

- ఓబామా లాంటి ప్రముఖుల హాజరు
- 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- కేంద్రాన్ని అనుమతి కోరాం
- అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం
- గాంధీ కుటుంబంలో నాకుమంచి అనుబంధం..
- దానిని ఎవరి కోసం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు : సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ,మార్చి13( వెలుతురు):

తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముం దని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల

2 లో..

## 15 నుంచి ఒంటిపూట బడులు




హైదరాబాద్,మార్చి13( వెలుతురు):

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం

2 లో..

## కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ అసత్య ఆరోపణలు

- అసెంబ్లీ లో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:



కేంద్ర ప్రభుత్వంపై సాంబశివరావు చాలా సత్య దూరమైన మాటలు మాట్లాడారు ,ఆయన పార్టీ కాంగ్రెస్ తో పొత్తు లో ఉంది ,ఆయన కాంగ్రెస్ ను పొగిడితే మాకు అభ్యంతరం లేదు ,కానీ కేంద్రంపై నిందలు

2 లో..

## 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా

# పట్టింపులేదా?

- అన్నదాతల ఆక్రందనలు విన్పించడం లేదా?
- కాల్వల్లో నీళ్లున్నా ఎందుకు వదలడం లేదు?
- పంట నష్టపరిహారం ఇవ్వరు....
- యాసంగి పూర్తయ్యేవరకు నీళ్లొదలండి
- రైతు భరోసా ఇవ్వరు. రుణమాఫీ పూర్తి చేయరు...
- ఇదేనా కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే?
- అసెంబ్లీలో తక్షణమే రైతు సమస్యలపై చర్చించండి
- కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఆదుకునే చర్యలు చేపట్టండి
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలి?
- దీనిని కూడా కేంద్రంపై నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా?
- రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాదు.. రైతుల ఫ్యూచర్ ఆలోచించండి
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి



హైదరాబాద్ వెలుతురు మార్చి 13:

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కొజొన్న పంటలు వేసినప్పటికీ.... ఆయా పంటలకు తగిన సమయంలో నీటిని వదలకపోవడంవల్ల ఇప్పటికే దాదాపు 10 లక్షల ఎకరాల మేరకు పంట ఎండిపోయినట్లు మా ద్రుష్టికి వచ్చింది. ముఖ్యంగా ఆయకట్టు చివరి పంటలకు నీళ్లందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. అయినా ప్రభుత్వ యంత్రాంగం రైతులను ఆదుకునేందుకు, పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. వాస్తవానికి ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండిపోయాయి. ఫలితంగా వానా కాలంలో రికార్డు స్థాయిలో అంటే 160 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వరి ధాన్యం దిగుబడి వచ్చింది. నీటి లభ్యతను ద్రుష్టిలో ఉంచుకుని యాసంగిలోనూ 56లక్షల ఎకరాల్లో వరి, మరో 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేశారు.


2 లో..

# విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

- విద్యుత్ సంస్కరణలతో గాడిలో పెట్టా
- ప్రపంచబ్యాంక్ జీతగాడని ఎదదేవా చేసారు
- అయినా ముందుచూపుతో మిగులు విద్యుత్ సాధించా
- సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక
- విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు

అమరావతి,మార్చి13( వెలుతురు):

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత



విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని

2 లో..

# వర్సిటీల్లో తప్పు చేయాలంటే భయం పుట్టాలి

- ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం
- అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు
- పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్ హామీ

అమరావతి, మార్చి13( వెలుతురు):

వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం



చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

### లోక్ సభ నియోజక వర్గాల డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం

ఇతర నేతలతో కూడిన డీఎంకే ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ని ఢిల్లీలో కలిసి, ఈ నెల 22న తమిళనాడు సీఎం స్టాలిన్ చెన్నైలో నిర్వహిస్తున్న సమావేశానికి రావాల్సిందిగాఆహ్వానంఅందజేశారు. భేటీ అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది సహా ఇతర రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై చర్చించడంతో పాటు కేంద్రం కుట్రలను నిలువరించేలా తదుపరి కార్యాచరణ తీసుకోడానికి విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు తమిళనాడు సీఎం స్టాలిన్ ని అభినందిస్తున్నాను. మా పార్టీ హైకమాండ్ అనుమతి తీసుకొని ఈనెల 22న చెన్నై వేదికగా జరగబోయే సమావేశానికి హాజరువుతాను.దేశ ప్రగతిలో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం ఎంతో ఉన్నప్పటికీ, కేవలం తమకు రాజకీయంగా పట్టు చిక్కడంలేదనే అక్కసుతో బీజేపీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను లిమిట్ చేయాలని భావిస్తోంది. ఈ కుట్రలను కచ్చితంగా తిప్పికొట్టి,దేశసమైక్యతను, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకుంటాం. అందుకోసం అవసరమైతే జాతీయ స్థాయిలో ఆందోళన చెపడతాం. తెలంగాణ రాష్ట్రంలోనూ డీలిమిటేషన్ అంశంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ,మాజీ మంత్రి జానారెడ్డి సారధ్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నాం. బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలతో పాటు పౌర సమాజం ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకొని కేంద్రానికి నివేదిస్తాం. ప్రతిఒక్కరు రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన సందర్భం ఇది." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## పరిపాలన దక్షకుడిగా రామకృష్ణారావు

స్వాతంత్ర్య సమరయోధుడు, పూర్వ హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రామకృష్ణారావు చిత్రపటానికిపుష్పాంజలిఘటించారు పరిపాలనా దక్షుడిగా,సాహితీవేత్తగా, బహు భాషా వేత్తగా బూర్గుల రామకృష్ణారావు బహుముఖ ప్రజ్ఞ కనపర్చారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన నివాళులు అర్పించినవారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి ,అనిల్ కుమార్ యాదవ్ ,చామల కిరణ్ కుమార్ రెడ్డి లున్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ అసత్య ఆరోపణలు

సరికాదని మహేశ్వర్ రెడ్డి అన్నారు, కేంద్రం లో బీజేపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాల వాటాను పెంచింది గతంలో 48 శాతం ఉన్న వాటాను 52శాతానికి పెంచింది ,రాష్ట్రంలో 7 లక్షల కోట్ల రైల్వే ప్రాజెక్ట్ లు నడుస్తున్నాయి ,డీలిమిటేషన్ పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు కావాలంటే దీనిపై చర్చకు సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు, పొన్నం కు మహేశ్వర రెడ్డి కౌంటర్ ఇచ్చారు ,మంత్రి సభను మిస్లీడ్ చేసి అబద్ధాలు ఆడుతున్నారు ,కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రాన్ని ఎందుకు అబివృద్ధి చేయలేదు ? గత బడ్జెట్ లో ఏపీకి ఇచ్చిన 15 వేల కోట్లు అప్పు మాత్రమే దాన్ని పట్టుకొని ఏపీకి ప్రత్యేక నిధులంటూ మాట్లాడటం సరికాదు అంటూ మహేశ్వర్ రెడ్డి విమర్శించారు,తెలంగాణపై కేంద్రానికి ఎటువంటి వివక్ష లేదు ప్రేమ ఉంది కాబట్టే లక్షల కోట్ల అభివృద్ధి పనులు తెలంగాణలో చేస్తున్నామనీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు,అలాగే కుల గణన లో బిసిలను తక్కువ చేసి చూపించారు ముస్లిం లను బిసిలలో కలిపి చూపించారు,హిందూ బిసిలను 40 శాతంగా చూపించడం దారుణమనీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు,

### వర్సిటీల్లో తప్పు చేయాలంటే భయం పుట్టాలిద

ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జీఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉండాలని సిఎం చంద్రబాబు (అఓ అరజీనిటసజీశిజీశిబీ) భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబ¡స ఔజీసజీ ఒనీ¡బర) అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు. మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్చార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఉన్న ఆరోపణల విషయంలో ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఫండ్స్ డైవర్సన్, అక్రమ నియామకాలతో ఏయూను రాజకీయ కార్యాలయంగా ఎలా మార్చారో అందరికి తెలుసునని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 1926లో స్థాపించబడిందని, తాను కూడా యూనివర్సిటీ పూర్వవిద్యార్థినని చెప్పారు. సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టిన రోజు పార్టీలు చేశారని, అడ్మినిస్ట్రేషన్ మ్యాన్యువల్లో ఉన్నట్లు ఆయన ఫాలో అవ్వలేదని, ఇష్టానుసారం అపాయింట్మెంట్ ఇచ్చారని శ్రీనివాసరావు అన్నారు. అతనిని ప్రైవేటు కాలేజీల నుండి తెచ్చి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా జగన్ నియమించారని, కొలిగ్స్ ఎవ్వరయినా లేట్‌గా వస్తే వారికి రూ. 25వేల్కు ÷న్ వేసేవారని అన్నారు. గతంలో గ్రాడ్యుఏట్ ఎమ్మెల్సి ఎన్నికలు అవుతుంటే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో దసపల్లా హోటల్‌లో మీటింగ్ పెట్టారని అన్నారు. దీనిపై కూడా విచారణ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చక కూడా ఇలాంటి క్రిమినల్స్ విషయంలో ఉదాసీనంగా ఉండడం తగదని అన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీని ప్రసాద్ రెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చాడని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో డబ్బు సంచులు మొదలుకోని అన్ని ఏయూలోనే జరిగాయన్నారు. యూజిసి రూసా నిధులు డిపిఆర్ ప్రకారం కాకుండా కోట్లది రూపాయయలు ఇష్టాను సారం నిధులు డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఉద్యోగాల నుండి తొలగింపబడ్డ వ్యక్తిని బ్యూటిఫికేషన్ డీన్‌గా పెట్టి 80 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, యూనివర్సిటీలోని భారీ వృక్షాలను జగన్ హెలీప్యాడ్‌ల కోసం కొట్టేశారని వీటన్నింటిపై విచారణ జరపాలని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో పరిశోధనలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులను ఇబ్బందులు పెట్టారని,పేద విద్యార్థులకు యూనివర్సిటీని దూరం చేశారని, ఇంకా ప్రసాద్ రెడ్డి గురించి చెప్పాలంటే ఒక రోజు కూడా సరిపోదని.. ఆయనపై విచారణకు టైంబౌండ్ పెట్టి చర్యలు తీసుకోవాలి రామకృష్ణ బాబు డిమాండ్ చేశారు.ఆంధ్రాయూనివిర్సిటీ అనగానే సర్వేపల్లి రాధాకృష్ణన్, సివిరామన్, సరోజిని నాయుడు, నీలం సంజీవరెడ్డిలు గుర్తుకు వస్తారని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. నియామకం జరిగాక స్వామి భక్తితో విగ్రహం పెట్టారని, కార్పోరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులకు బీఫాంలు ఏయూలో ఇచ్చారని, ఇలాంటివి మళ్లీ ఏ యూనివర్సిటీలో రాజకీయ కార్యకలాపాలు లేకుండా ఉండేలా కఠిన చర్యలు ఉండాలని అన్నారు. అన్ని ఆరోపణలపై విజిలెన్స్ విచారణ చేసి కాలపరిమితితో చర్యలు తీసుకోవాలన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధ ముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు. పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ల లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజలు ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా

# పట్టింపులేదా?

వీటితోపాటు జొన్న, పప్పుదాన్యాలు, నూనెగింజల పంటలు కూడా వేశారు. యాసంగి పంటలు వేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. యాసంగిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలనే అంశానికి సంబంధించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా వ్యవసాయ శాఖ అమలు చేయలేదు. మరో నెల రోజుల్లో పంటలు కోతకు రాబోతున్న తరుణంలో పొలాలకు నీరందక పోవడంవల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చెరువుల్లో నీరు తగ్గడంతో భూగర్భ జలాలు పడిపోయి బావులు, బోర్ల కింద పంటలన్నీ ఎండి నేలరాలుతున్నాయి. ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. ఎందుకంటే శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, ఎల్లంపల్లి, ఎల్ఎండీ, సింగూరు సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 340 టీఎంసీలకుపైగా నీటి నిల్వ ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ఇందులో 150 టీఎంసీల మేరకు డెడ్ స్టోరేజీ పోగా, మరో 190 టీఎంసీలకుపైగా నీరు అందుబాటులో ఉంది. తాగునీటి అవసరాలకు మినహాయించి మిగిలిన నీటిని సకాలంలో విడుదల చేసి చెరువులు నింపినట్లయితే పంటలు ఎండిపోయే దుస్థితి తలెత్తేది కాదు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం, వ్యవసాయ శాఖ ప్రణాళిక లేమి కారణంగా నీళ్లున్నా వాడుకోలేకపోవడంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఎకరాకు రూ.30 వేలకుపైగా పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి సాగు చేస్తున్న రైతులకు మరో నెలరోజుల్లో పంట చేతికి అందే సమయంలో పైర్లు ఎండిపోవడమంటే నోటి కాడ ముద్దను నేల పాలు చేయడమే. ఎండిపోతున్న పంటలను రక్షించడానికి రైతులు ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రను వీడకపోవడం క్షమించరాని చర్య. పంటలు ఎండిపోయి పశువులకు మేపుకుంటున్నా, ఎండిన పంటను తగలబెడుతున్నా వ్యవసాయశాఖ మేల్కొకపోవడం, రైతుల పెట్టుబడి నష్టాన్ని గుర్తించకపోవడం బాధాకరం. పాలకుల నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలి? ఇప్పటికే రైతు భరోసా సాయం అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాక 20 లక్షలకుపైగా రైతులు అప్పులు చెల్లించకలేక అల్లాడుతున్నారు. గతంలో పంట నష్టపోతే పరిహారం అందక అరిగోస పడుతున్నారు. రైతు రాజ్యమని బీరాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి ఏం సమాధానం చెబుతుంది? కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా? కనీసం రైతులు పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయకపోవడం దుర్మార్గం. రాష్ట్రానికి, దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత అష్టకష్టాలు పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటుంటే... వారి సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనడంతోపాటు వారికి అండగా ఉన్నామనే భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఈ అంశాన్ని కూడా కేంద్రంపైకి నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా? ప్రభుత్వ అధినేతగా రాజకీయ నాయకుల స్టేచర్ గురించి మాట్లాడి మీడియాలో వార్తలకెక్కడం కాదు%ొ% ప్రభుత్వ అధినేతగా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించి వారికి అండగా నిలవాలి. తక్షణమే రాష్ట్ర రైతాంగం పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలి. అసెంబ్లీ సాక్షిగా రైతులను ఆదుకునేందుకు ప్రకటన చేయాలి. మరింత నష్టం జరగకుండా వెంటనే ప్రాజెక్టులనుండి నీటిని విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు.గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యుసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు. 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలు 9 శాతంగా ఉన్నాయన్నారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తామని తెలిపారు. 960 మెగావాట్ల జల విద్యుత్ కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో తొలి సంస్కరణలు తీసుకొచ్చింది తెదేపా ప్రభుత్వమేనని చంద్రబాబు అన్నారు. శాసనసభలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్‌మిషన్‌గా విభజించాం. ఎనర్జీ ఆడిటింగ్ తీసుకొచ్చాం. కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం. ఆనాడు తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలను చూసి సంతోషించాం. వ్యవసాయానికి యూనిట్‌కు వసూలు చేసే పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకుంది తెదేపా ప్రభుత్వమే. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉండేది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దాన్ని సవాల్‌గా తీసుకున్నాను. 2014 డిసెంబర్‌కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేసి.. జనవరి 2018 నాటికి మిగులు విద్యుత్ సాధించిన రాష్ట్రంగా మార్చాను. ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. 9 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తున్నాం. నేను 1995లో మొదటిసారి సీఎం అయ్యేసరికి 10 నుంచి 15 గంటల పాటు కరెంట్ కోతలుండేవి. పరిపాలన ఎలా ఉండాలో ఆలోచించా.. అందుకు అనుగుణంగా ప్రణాళికలతో ముందుకెళ్లా. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చాం. ప్రపంచం మొత్తం అధ్యయనం చేశా.. ప్రపంచ బ్యాంకు జీతగాడు అని నాపై విమర్శలు చేశారని, అయినా సంస్కరణలతో ముందుకు సాగానని చంద్రబాబు అన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడండి

- అప్పులు చేసి చికిత్స పొందుతున్నారు
- డిప్యూటీ సియంతో టీయూడబ్ల్యూజే
- సానుకూలంగా స్పందించిన భట్టి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం వాపోయింది. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది. గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డులు కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారాని ఆయన గుర్తుచేసారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వేల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకుశంగా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, జర్నలిస్ట్స్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్ యాదవ్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:**
హెూలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దినదినాభివృద్ధి సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుకలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకొని హెూలీ ప్రాముఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడాలేకుండా ఉత్సాహంగా జరుపుకొనే హెూలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.




## 8వ నేపాల్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడిగా డా. పొన్నం రవిచంద్ర




**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
నేపాల్లో ఈ నెల 19వ తేది నుండి 25వ తేది వరకు జరగనున్న అంతర్జాతీయ 8వ చలన చిత్రోత్సవంలో భాగంగా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ (IFFS) డాన్ క్విక్సోట్ ఫీచర్ ఫిల్మ్స్ అవార్డుకు భారతదేశం నుండి జ్యూరీ సభ్యుడిగా ఫిల్మ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా సౌత్ రిజీయన్ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు డా. పొన్నం రవిచంద్ర గౌడ్ నియమితులయ్యారు. ఈ చిత్రోత్సవానికి రవిచంద్రతో పాటు నేపాల్కు చెందిన రక్ష సింగ్ రాణా, స్పెయిన్ దేశానికి చెందిన జోన్ మార్క్ మోంటియల్ డియాజ్ లను నియమించినట్లు ఫెస్టివల్ చైర్పర్సన్ కె.పి. పాఠక్ తెలిపారు. జ్యూరీ సభ్యులు IFFS డాన్ క్విక్సోట్ ఫీచర్ ఫిల్మ్ అవార్డు కోసం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడంలో సహాయపడుతుంది. వారి ప్రపంచ అనుభవం మరియు సినిమా పట్ల వారి ప్రేమ అత్యంత అత్యుత్తమ సినిమాలు మాత్రమే గుర్తించబడతాయని ఆశిస్తున్నట్లు కె.పి. పాఠక్ అభిప్రాయపడుతూ సందేశాన్ని పంపారు. వీరితో పాటు ప్రపంచ పనోరమా, నేపాలీ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యులుగా డాక్టర్ ర్వితా దత్తా, జమాల్ షా, ప్రొఫెసర్ లియు జియాయిన్, సురక్ష పంత, లఘు, డాక్యుమెంటరీ జాతీయ మరియు అంతర్జాతీయ చిత్రాలకు జ్యూరీ సభ్యులుగా దీపేంద్ర గౌచన్, కరీం అజ్మీ, ఖండకేర్ సుమోన్ నియమితులయ్యారు.

## స్పీకర్ ను అవమానించడం తగదు: మంత్రి సీతక్క

- రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు ఇచ్చిన కేటీఆర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:**
అసెంబ్లీలో మంత్రి సీతక్క బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు పై స్పందించారు , బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేల వైఖరి అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని మంత్రి సీతక్క మండిపడ్డారు,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి



వ్యక్తిగతంకాదు,అదిరాజ్యాంగబద్ధమైన స్థానం. గతంలో మాకు అన్యాయం చేసిన వాళ్లు, ఇప్పుడు దళిత వర్గానికి చెందిన స్పీకర్ను టార్గెట్ చేయడం అప్రజాస్వామికం.స్పీకర్ను ఏకవచనంలో అవమానించిన జగదీష్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామనీ మంత్రి సీతక్క తెలిపారు, కాగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇప్పటికే ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేశారు, స్పీకర్ ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని సభ నుంచి బహిష్కరించారు,దీంతో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ నిరసనగా తెలంగాణ ప్రాంగణం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే లు నిరసన చేపట్టారు, దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అయితే వారి నిరసన దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు,రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించారు, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టి బొమ్మలను దహనం చేయాలని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు .

## చెన్నై లో 22 న జరిగే నిరసన దీక్ష కు బీఆర్ఎస్ హాజరు: కేటిఆర్

- కేటిఆర్ ను కలిసిన డీఎంకే నేతలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:**
తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో మార్చి 22న చెన్నైలో నిర్వహించబోతున్న లోక్ సభ డీలిమిటేషన్ ను వ్యతిరేకించే సమావేశానికి బీఆర్ఎస్ ను ఆహ్వానించేందుకు హైదరాబాద్ వచ్చిన డిఎంకే నేతలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ మరియు నీటి సరఫరా మంత్రి కె.ఎన్. నెహ్రూ, రాజ్యసభ ఎంపీ ఎన్.ఆర్. ఎలాంగో బృందంతో తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సమావేశమయ్యారు.అనంతరం రెండు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ డీలిమిటేషన్ మీద దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాల్సిన సందర్భం ఇది. తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సమష్టిగా పోరాడినట్లయితే తప్పకుండా దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది. 1970-80 దశకంలో ఫ్యామిలీ ప్లానింగ్ బాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ స్థానాలను కొత్తగా వచ్చిన సెన్సెస్ ప్రకారం నిర్ణయిస్తాం అనడం అన్యాయం. ఫలితంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఈ విషయంలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్ తరపున హాజరుకావాలని కేసీఆర్ఆదేశించారు.కేసీఆర్ ఆదేశం ప్రకారం మార్చి 22న జరిగే సమావేశానికి హాజరై బీఆర్ఎస్, తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామనీ కేటీఆర్ తెలిపారు,

# సంపాదకీయం..

## జనాభా పెరుగుదల... దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి. హోళీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యాలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరీ సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు.ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభిశృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన వియరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకతను డిఎంకె వీడాలి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సమయం చూసి బుద్ది చెప్పకపోతే నష్టపోయేది మనమేనని గుర్తించాలి.

# మరోమారు ప్రయోగం విఫలం

- **సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష**

**వాషింగ్టన్,మార్చి13( వెలుతురు):**



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడింది. అమెరికాలోని ఎ÷-లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడించింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడింది. క్రూ-10 ద్వారా కొత్త బృందం ఐఎస్-ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

# భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

- **హోళీపండగకు ప్రత్యేక స్థానం**

**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**



హోళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోళీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోళీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోళీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోళీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోళీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోళీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోళీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోళీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోళీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోళీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

# వసంతాగమన సూచిక

**కృష్ణుడికి డోలోత్సవ వేడుక !**



**తిరుమల,మార్చి13( వెలుతురు):**

ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనీని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహు.. కుహు.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోళీ..

# దేశవ్యాప్తంగా హోళీ వేడుకలు

- **వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు**

**న్యూఢిల్లీ,మార్చి13( వెలుతురు):**



హోళీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోళీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోళీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోళీ నిర్వహిస్తారు. హోళీ రోజున రంగులు పూసుకోవడంతో బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. హిందూ పురాణాల ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఈ ఉత్సావాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు, పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వలన స్నేహబంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలా మంది నమ్మకం.అయితే ఈ రంగుల పండుగలో వినోదాలతో పాటు ఆనందమయ హోళీ జరుపుకోవాలంటే కొన్ని విషయాల్లో జాగ్రత్తలతో పాటు అప్రమత్తత అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఈ నెల 14 హోళీ సందర్భంగా సెలవు దినం కావడం మరుసటి రోజు శనివారం ఆదివారం కావడంతో హోలీతో పాటు మూడు రోజులు తమ సొంత ఊర్లలో ఆనందగా గడిపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో బస్సులు, రైళ్ళకు టికెట్లకు రద్దీ పెరిగింది. మరి కొందరు సొంత వాహనాల ద్వార ఊర్లకు సిద్దమౌతుంటే మరి కొందరు ప్రైవేటు వాహనాలను అ÷-దదెకు తీసుకుని ఊర్లకు వెళ్లేందుకు సిద్ద పడుతున్నారు.

# హోళీ పండగకు రకరకాల ఆచారాలు

- **రంగులు చల్లుకోవడలో ఆనందం**
- **కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు**

**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**

వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోళీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోళీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు.

ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

# మహిళలు కరాటే నేర్చుకోవాలి

- మహిళలు తమ ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి
  - శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ ,
- రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత





**శంకర్ పల్లి వెలుతురు మార్చి 13**

ఎల్ బి కే షార్ట్ ఫిలిం డైరెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరోసా షార్ట్ ఫిలిం గ్రూప్ సభ్యులను నటులను ఆయన గురువారం నాడు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కరాటే తో పాటు చదువులో కూడా విద్యార్థులు బాగా రాణించాలని తెలిపారు మహిళల రక్షణ కోసం షీ టీం మరియు పోలీసు యంత్రాంగం కూడా రక్షణ కల్పించే విధంగా ఎన్నో చర్యలు తీసుకుంటుందని నిందితులను పట్టుకుని జైలుకు పంపడం కూడా జరిగిందని తెలిపారు మహిళలకు పోలీస్ అండగా అనుక్షణం ఉంటుందని అలాగే మహిళలు కరాటే ను కూడా తప్పకుండా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు ఇలాంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి వేనేంద్ర చారి షార్ట్ ఫిలిం నటులు భవ్య, దీరు, జంగయ్య, అనిల్ కుమార్, హరీష్, ఇంద్రసేన, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎన్ ఆర్ కాలనీ లో చలివేంద్రం ప్రారంభం



**వెలుతురు, అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 13:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం0 రావి నారాయణరెడ్డి కాలనీ -3 భూ పోరాటకేంద్రం లో దాతలు వడ్యా రమేష్ నాయక్- ప్రియా, కవిత దంపతుల సహకారం తో చలివేంద్రం ను గురు వారం నాడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, కాటి అరుణ, వట్టి నవనీత, దాసరి ప్రసాద్ మరియు దేవమ్మ,దూపం నిరంజన్, రామవత్ సక్కు నాయక్, సైదులు ముదిరాజ్, ఆవులయాదగిరి,రఘువేందర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు,

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయండి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 13:**

రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ నియోజక వర్గ పరిధిలోని హయత్ నగర్ డివిజన్ గాయత్రీ నగర్ కాలనీ లోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు , గురువారం నాడు ఆయన డివిజన్ లోని గాయత్రీ నగర్ నూతన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు,కాలనీవాసులకు విశాలంగా ఉండే విధంగా సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు,ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్,ఏఈ హేము నాయక్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం.

## - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**




సంస్కృతంలో ఉన్న రామాయణన్ని పండితుల నుంచి సామాన్య ప్రజల వరకు అర్థమయ్యే రీతిలో అచ్చమైన తెలుగులో రచించిన మహోఖ్యాతి మొల్ల మాంబకే దక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.మొల్ల జయంతి సందర్భంగా ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కడప జిల్లాలోని నిరుపేద కుమ్మరి కుటుంబంలో 14వ శతాబ్దంలో జన్మించినదని అన్నారు. చిన్నతనం నుంచే రాముడుపై దైవభక్తి ఉండడం వల్ల రామాయణ%శీ% రాయాలనే ఆలోచన భీజం బాల్యం నుంచే పడిందని అన్నారు.ఒక శూద్ర స్త్రీ రామాయణన్ని రాయడం ఆరోజుల్లో బ్రాహ్మణులు జీర్ణించుకోలేక పోయారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అద్యక్షుడు తాటికొండ విక్రమ్,తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, మాలమహానాడు అధ్యక్షుడు చంద్ర మోహన్ రాయ్, ఓయు జెఏసి నేత అజయ్ సామ్రాట్, కుమ్మరి రాము పాల్గొన్నారు.

# కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

## రాష్ట్ర ఎంపీ లు - మాజీ మంత్రులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:**

రాబోయే 25 ఏండ్ల పాటు తెలంగాణ రైజింగ్ విజన్‌ను సమున్నతంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జయశంకర్ ని కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.ఈ ఏడాది హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్ పోటీలు, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్ ఈవెంట్లు, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వంటి వేదికల వివరాలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దౌత్య సహకారంతో జరిగే ఈ గ్లోబల్ ఈవెంట్స్ విజయవంతం అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విదేశాల్లో నిర్వహించే భారత కార్యక్రమాల్లోనూ తెలంగాణ రైజింగ్‌కు తగినంత ప్రచారం, ప్రాధాన్యం కల్పించాలని విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థన పట్ల విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రధానంగా ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోన్న హైదరాబాద్ నగరంలో చేపట్టే కార్యక్రమాలకు విదేశీ వ్యవహారాల శాఖ మద్దతు ఇస్తుందనికేంద్రమంత్రితెలియజేశారు.

కేంద్ర మంత్రి జైశంకర్ తో జరిగిన భేటీలో ముఖ్యమంత్రి వెంట కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ డాక్టర్ మల్లు రవి చామల కిరణ్ కుమార్ రెడ్డి లున్నారు.

# ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ను వేగవంతం చేయాలి : కలెక్టర్ గౌతమ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి:**



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ (LRS) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించిన కలెక్టర్ గౌతమ్.గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డు ఆఫీసర్లతో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియపై ఆరాతీసి , ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ఏ విధంగా చేస్తున్నారు, మొబైల్ ఆప్ ద్వారా అప్లికేషన్ నంబరు , పేరు , మొబైల్ నెంబర్ మొదలగు వివరాల ద్వారా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ కాపీలను వీలైనంత తొందరగా అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, దాని వలన ప్రజల్లో నమ్మకం కలిగి మిగితా వారు కూడా రుసుము చెల్లించడానికి ముందుకొచ్చే అవాకారం ఉందని తెలిపారు.అప్లికేషన్లను క్రమబద్ధమైన మాపింగ్ చేసి ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్లు నిర్ణీత వ్యవధిలో నిర్దేశించిన ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ నెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టరు ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్ధికరణ దరఖాస్తుల పై పురోగతిని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లో వచ్చే ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకొని సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు,సాంకేతిక సమస్యలద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ ఈ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ పద్ధతిని అమలు పర్చడానికి కృషి చేయాలనీ అందుకు కాను తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ , బాచుపల్లి ఎంఆర్ ఓ పూల్ సింగ్ , మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సంస్థాన్ నారాయణపురం కుమ్మరి కులస్థులు

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 13 :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తొలి తెలుగు మహిళ కవిత్రి శ్రీ శ్రీ శ్రీ కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో కుమ్మరి సంఘం పెద్దలు మాట్లాడుతూ అతిపేద కుటుంబంలో పుట్టినటువంటి మహిళ చిన్నతనంలో కవిత్వం మీద ఆసక్తితో కవిత్వాన్ని నేర్చుకొని రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు భాష లోకి అనువదించిన మొదటి మహిళా అని వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. అదేవిధంగా హాజరైనటువంటి అతిథులు సంఘం అధ్యక్షులు కవయిత్రి మొల్ల గురించి మాట్లాడడం జరిగినది. అదేవిధంగా కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తులకు ప్రభుత్వ నుండి కుండల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రభుత్వం కుమ్మరి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అత్యధిక ఓటర్లు జనాభా కలిగినటువంటి నారాయణపురం మండల కేంద్రంలో వారికి అన్ని విధాలుగా ఉపాధిని కల్పించి స్వయం ఉపాధిగా కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా



నిర్వహించాలి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కుమ్మర సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య మాజీ అధ్యక్షులు చిలివేరు అంజయ్య సిలివేరు వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్, కోశాధికారి చిలువేరు సైదులు, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి శేఖర్, బొడ్డుపల్లి లోకనాథం, చిలువేరు సాయిబాబా, చిలువేరు భిక్షమయ్య, మాజీ వార్డు సభ్యులు చిలువేరు శంకర్,చిలువేరు కృష్ణ, చిలువేరు సంజీవ, ఎంకులు, భిక్షమయ్య,వెంకటేశం, మహిళా అంగన్వాడి ఉద్యోగులు చిలువేరు అరుణ, సునీత ఆశ వర్కర్ సరిత తదితరులు సంఘం సభ్యులు కుల సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు

- ప్రియదర్శిని మేడి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13**

హోళీ పండుగను పురస్కరించుకుని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో స్వపరిపాలనా దినోత్సవం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులుగా, రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను చక్కగా పోషించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చెన్నోజు సాయితేజ ,డీఈవోగా పి.వర్షిత ,కలెక్టర్ గా ఈ. భవ్య శ్రీ, ఎమ్మెల్యేగా ఐ. సాయి ,విద్యాశాఖ మంత్రిగా ఆర్. శివశంకర్ పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతం చేయుటకుగాను వారికి అవేర్నెస్ పెంపొందించడానికి గాని ఇటువంటి కార్యక్రమాలు దొహదం చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్పర్సన్ పులగం సులోచన ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి ,ఉయ్యాల బిక్షమయ్య ,దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి, అంగన్వాడీ టీచర్ జ్ఞానేశ్వరి పాల్గొనడం జరిగింది.

# ఎంఎల్ సి సత్యం ను అభినందించిన సీపీఐ నాయకులు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 13:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్లగొండ జిల్లా కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ గా నియామక పత్రం అందుకున్న సందర్భంగా సీపీఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి సగృహంలో సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



ఎంఎల్ సి గా ఎన్నికైన సత్యం ను సీపీఐ పార్టీ నాయకులు అభినందించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు పల్లా వెంకట రెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు,ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దే శ్రీనివాసులు. ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ,కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి, చౌటుప్పల్ సీపీఐ మండల కార్యదర్శి శేఖర్ రెడ్డి, సంస్థాన్ నారాయణపురం సీపీఐ నాయకులు బచ్చనగొని గాలయ్య, చిలువేరు అంజయ్య తదితరులు నెల్లికంటి సత్యం కు శుభాభినందనలు తెలియజేశారు

# సంస్థాన్ నారాయణపురం ఐ.ఎన్.టి.యు.సి కమిటీలో ఎలాంటి గ్రూపులు లేవు

- జిల్లా అధ్యక్షులు వేసినా కమిటిలే ఫైనల్
- జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్13 :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం ఐ.ఎన్.టి.యు.సి మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యదర్శి ఆర్ ప్రకాశ్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కొన్ని రోజులుగా గ్రూపులు ఉన్నాయని వస్తున్నటువంటి వార్తలకు ముగింపు పలుకుతూ మండలంలోని ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఏ కమిటీలు అయినా జిల్లా అధ్యక్షుని ద్వారానే నియామకం జరుగుతుందని వారు అన్నారు. మండల కేంద్రంలో ఐ.ఎన్.టి.యు.సి ఎంతో బలంగా ఉంది అని కార్మికుల కోసం పనిచేసే నాయకులకు ఐ.ఎన్.టి.యు.సి ఎప్పుడు అండగా



ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి నాయకులకు అవకాశం కల్పించాలని వారు తెలిపారు. కార్మికులకు వారి హక్కులను కాపాడడానికి అన్ని విధాల సహకరిస్తామని ప్రతి ఒక్కరు ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ లో చేరి లేబర్ కార్డులో పొందాలని రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నందున ప్రతి కార్మికునికి ఐ.ఎన్.టి.యు.సి అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతూ ప్రజ్ఞా నాయక్, ఐ.ఎన్.టి.యు.సి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కే.బడే సాబ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి అక్బర్ అలీ, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా సహా కార్యదర్శి రాచకొండ లింగస్వామి, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు లగ్గొని వెంకటేష్ గౌడ్, ఐ.ఎన్.టి.యు.సి నారాయణపురం మండల అధ్యక్షులు డి.గణేష్, రాజీవ్ గాంధీ భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూలమాని శంకర్, గౌరవ అధ్యక్షులు సిరిపంగి గోపాల్, నారాయణపురం మండల ప్రధాన కార్యదర్శి జక్కల శ్రీశైలం యాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుక్క శ్రీను, పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షులు నడికుడి లింగయ్య, కంకణాలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దశరథ, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గం గలయ్య, చిలుకూరి శ్రీనివాసు, ఐతగొని సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను పెనాల్టీపై 90 శాతం రాయితీ కల్పించాలి

- అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు

**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో పౌరులకు ఆస్తిపన్ను పెనాల్టీపై 90 శాతం రాయితీ అవకాశం కల్పిస్తూ ఓటీఎస్ ( వన్ టైం స్కీం ) ను తేది : 07/03/2025 ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా గురువారం జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు ఆదేశాలతో పట్టణ బిఆర్ఎస్ నాయకులు జిల్లాల పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా ఆస్తి పన్ను పెనాల్టీపై( వడ్డీ) 90 శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైని) మనోజ్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఆర్డిఓ రాజు లను కలిసి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ మాదిరిగానే ఆస్తి పన్ను పెనాల్టీపై 90 శాతం రాయితీని అన్ని మున్సిపాలిటీలోని ప్రజలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భేదం లేకుండా రాష్ట్రంలోని ప్రజలను అందరిని సమానంగా చూడాలని అన్నారు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం 90 శాతం రాయితీ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు ప్రభు యాదవ్, శివప్ప, ఆశం, రాకేష్, సాజిద్, అలీ, నరేష్ రెడ్డి , సికందర్ తదితరులు పాల్గొన్నారు.





## కుమారుడి వివాహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఆహ్వానించిన కూన సత్యం గౌడ్..



**కూకట్ పల్లి మార్చి 13 వెలుతురు:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి రావలసిందిగా మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. వారిలో కూన రవీంద్ర గౌడ్, పాల్గొన్నారు.

## కొప్పుల వేణ రెడ్డిని ఘనంగా సన్మానించిన మెడికల్ అసోసియేషన్



**సూర్యాపేట వెలుతురు మార్చి 13:** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతన బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేనారెడ్డిని గురువారం సూర్యాపేట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు యామ ప్రభాకర్, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధ్యక్షులు ముశం హరి ,ప్రధాన కార్యదర్శులు గుండా శ్రీనివాస్ ,ఊట్కూరి సైదులు కోశాధికారులు చందన లింగయ్య ,కర్నాటి వెంకటేశ్వర్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ మానసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చేతి కర్రలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ధర్మేందర్ గౌడ్



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్13 :** మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామం 5వ వార్డులో హనుమాన్ ఫౌండేషన్ చైర్మన్ కొండూరి ధర్మేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజున వేసవికాలం దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటుచేసి, వృద్ధులకు చేతి కర్రలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కొండూరి వెంకన్న గౌడ్, ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, బత్తుల లింగస్వామి, బాలగోని వెంకటేష్, ఇప్ప వెంకటేష్, మహిళలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా మొల్ల మాంబ 585 వ జయంతి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 13 :** మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలువేరు కృష్ణ ఆధ్వర్యంలో, తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మరి కుల ముద్దుబిడ్డ మొల్లమాంబ 585 వ జయంతి కార్యక్రమంను గురువారం రోజున మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రి, వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మహాకవి అని కొనియాడారు. వారి జన్మదినము ను జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు నరసింహ, వూషయ్య, వెంకటేశం, గాలయ్య, విజయ్ కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం గారికి అసెంబ్లీ ఆవరణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారికి శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**

## ఈ నెల 15 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ కమిటి సమావేశం

- కన్వీనర్ రాంచందర్ భీంవంశీ...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
ఈ నెల 15 న సాయంత్రం 6:00 గంటలకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 2025 సంవత్సరానికి మహా మానవతా వాది విశ్వ రత్న డాక్టర్ భీంరావు అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరపడానికి సమావేశం నిర్వహించబడునని కన్వీనర్ రాంచందర్ భీంవంశీ తెలిపారు. ఈ సమాశంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ నూతన కమిటి-2025 ఎన్నిక జరుపబడును అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక వైద్యులు మాన్యశ్రీ కాన్షీరామ్ 90వ జయంతి కార్యక్రమం నిర్వహించబడునని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు అందరు ఎక్కువ సంఖ్యలో హాజరు కావలసిందిగా వారు కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర హీనునిగా మిగిలిపోతాడు

- అబ్రహం మాదిగ



**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
ఎస్సి వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగాల పరీక్ష ఫలితాలను విడుదల చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ జహీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పియస్, ఏంఎస్పి, ఎంఈఏఫ్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు రెండవ రోజు దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ,ఉల్లాస్ మాదిగలు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణపై చట్టం చేస్తామని ఒకవైపు చెప్తూనే, మరొక వైపు ఆగమేఘాల మీద ఎవరు అడుగకున్నా హుటాహుటిన ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న రేవంత్ రేడ్డి ఎవరి మెప్పు కోసం తలోగ్గి నమ్మిన మాదిగలను ద్రోహం చేయడం ముఖ్యమంత్రిగా మీకు తగునా ఇప్పటికే మీవల్ల నష్టపోయాం. మళ్ళీ నమ్మక ద్రోహం తలపెట్టకు నమ్మిన వారిని నయవంచనకు గురి చేయకు అని అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోమని ప్రశ్నిస్తూ, శాంతియుతంగా నిరసన చేపడుతున్న మా మాదిగ విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయించడం. హేయమైన చర్య అని అభివర్ణించారు. కచ్చితంగా ఈ తెలంగాణ గడ్డమీద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో రేవంత్ రెడ్డిని రాజకీయగా సమాధి చేయడం పక్క అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్, ఏంఎస్పి, ఎం ఈ ఏఫ్ నాయకులు రాంచందర్, జైరాజ్, అరుణ్, ఆనంద్, జైపాల్, దిలీప్, దింపుల్, పవన్ కుమార్, శివప్ప, రాకేష్, అజయ్ మాదిగలు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

- కోహీర్ ఎస్ ఐ సతీష్



**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
రేపటి హెూలీ పండుగ, రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్ధనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా కోహిర్ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ సతీష్ తెలిపారు. పట్టణంలో సర్వమత సమ్మేళనంతో శాంతి నెలొల్పాలనే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరమత సహనం పాటించే విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని వారన్నారు.

## డ్రైవింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13**

మంచిర్యాల జిల్లాలోని వెనుకబడిన తరగతుల యువతీ, యువకులకు డ్రైవింగ్ కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ- హైదరాబాద్ ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ-హకీంపేట, హైదరాబాద్ నుండి హెచ్.ఎం.వి., ఎల్.ఎం.వి. డ్రైవింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, 38 రోజుల శిక్షణ పూర్తి అయిన తరువాత సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మనెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందని, హకీంపేటలోని టి.ఎ. & జెడ్.ఎస్.టి.సి. (టి.జి.ఆర్.టి.సి.) ద్వారా అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎల్.ఎం.వి. కొరకు 18-45 సం.లు, హెచ్.ఎం.వి. కొరకు 20-45 సం.ల వయస్సు ఉండి, 8వ తరగతి ఉతీర్ణులై ఉండి, ఆధార్కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉ ండాలి), పాస్ పోర్ట్ ఫొటోలతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-5లో గల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ నుండి 31వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు కార్యాలయ పనివేళలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కార్మికులను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి...
- సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు....



**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, కార్మికుల సమస్యలను కనీస వేతనాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఈ సమస్యలపై, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం సీఐటీయూ కార్యకర్తలు ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు పిలుపునిచ్చారు. గురువారం శ్రామిక్ భవన్ లో జరిగిన సిఐటియు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకోకుండా కనీస వేతనాలను అమలు చేయకుండా కొత్తగా లేబర్ కోడ్లు తేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేతనాలు పెంచకుండా కొత్త జీవోలను సవరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు కార్యకర్తలు ఉద్యమించాలని అన్నారు. తక్షణమే కనీస వేతనం సవరణలు చేసి కనీస వేతనం 26,000 ఉండే రకంగా నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దొంగ చాటున అమలు చేయాలని చూస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను పరిరక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, మండలాల, రంగాల నాయకులు నరసయ్య గౌరమ్మ నరేష్ జగదాంబ ఆనంద్ సత్యన్నా రెహానా తదితరులు పాల్గొన్నారు.

## బి ఎన్ రెడ్డి నగర్ లో థీమ్ పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, వనస్థలి పురం, మార్చి 13:**
బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్లోని బి.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్-3లో హెచ్.ఎం.డి.ఏ ఆధ్వర్యంలో రూ.1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన థీమ్ పార్క్ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపు ఒక ఎకరం స్థలంలో అద్భుతంగా ఈ థీమ్ పార్క్ను నిర్మించామని, ఇందులో బుద్ధుడి విగ్రహం, యోగా చేయడానికి ప్రత్యేక స్థలం, చిల్డ్రన్స్ ప్లే పార్క్, వాకింగ్ ట్రాక్, అద్భుతమైన ఉద్యానవనం (గార్డెన్) ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే, ఓపెన్ జిమ్ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం పార్క్కు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, పూర్తిస్థాయిలో పార్క్ నిర్మాణం పూర్తి అయినందున, దయచేసి పార్క్ ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ విషయంపై స్పందించిన సుధీర్ రెడ్డి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు మధుయాష్కీ అధికారులపై ఒత్తిడి తెచ్చి కావాలని పార్క్ ప్రారంభాన్ని వాయిదా వేయిస్తున్నారని అన్నారు. ఈ పార్క్ ప్రారంభం వల్ల సుధీర్ రెడ్డి ప్రజల్లో మంచి పేరు వస్తుందని భావించి, దాదాపు మూడు నెలలుగా ప్రారంభాన్ని ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, "ఈ పార్క్ను మంత్రి చే ప్రారంభిస్తాం" అని చెబుతున్నారని, అయితే వారికి మంత్రి గారి అపాయింట్మెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. అయినప్పటికీ, ఈ పార్క్ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించామని తెలిపారు. అదే విధంగా 118 జి.ఓ. అంశంలో సుధీర్ రెడ్డి మోసం చేశారంటూ కాంగ్రెస్ నాయకులు కొంతమంది కాలనీవాసులకు అపోహలు కలిగించారని, అయితే 118 జి.ఓ. విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఇంటికీ కన్వీనియన్స్ డీడ్లు ఇప్పించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. అనంతరం, పక్కనే ఉన్న బి.ఎన్.రెడ్డి నగర్ అసోసియేషన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పార్క్, ఓపెన్ జిమ్ను సందర్శించి అక్కడ ఉన్న మహిళలు, యువత, చిన్న పిల్లలతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు అనిల్ చౌదరి, సుమన్ గౌడ్, సతీష్ కుమార్, రాఘవేంద్రరావు, కృష్ణ గార్లు అలాగే పలు కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో,నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

- బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు మార్చి 13:**



అక్రమ అరెస్టులతో ప్రజా సంఘాల ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. గురువారం రోజున సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర ధర్నా జరుగుతున్న సందర్భంగా ముందు రోజు నుండే ప్రజా సంఘాల కార్యకర్తలు, నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లి అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రత్మక పోరాటానికి తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలను వెన్నిక్కి తీసుకుంటామని రాత పూర్వకంగా హామీ ఇచ్చి మళ్ళీ ఇప్పుడు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అలాగె ఉద్యమం సందర్బంగా అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ఇంత వరకు ఎత్తి వేయలేదని,రైతుల పంటల గ్యారంటీ హామీ చట్టం తేవడంలో,రైతు పండించిన పంటలకు కనీస మద్దత్తు ధర అమలు కావడం లేదని, రైతాంగం శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు కొమ్ము కాయకుండా రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని, రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కడ మనుగడ సాధించలేదని, రాతపూర్వకంగా హామీ ఇచ్చిన 3 చట్టాలను వెంటనే ఉప సంహారించుకోవాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని, కనీస మద్దత్తు ధరల చట్టం,పంట కొనుగోలు గ్యారంటీ చట్టం అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## రంగుల కేళి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13**

సంబరాలు అంబరాన్ని తాకగా
పూల రంగులు పున్నమి రోజు పులకించగా
రంగుల హరివిల్లు లోకమంతా విరజిమ్మగా
"హెూళికా పూర్ణిమ" రాక్షసిని
కామ దహనంలో ఆహుతి చేయగా
బృందావనంలో కృష్ణుడు గోపికలతో
రంగుల కేళి ఆడగా
చెడుపై మంచి విజయాన్ని సాధించగా
శీతాకాలానికి వీడ్కోలు పలుకుతూ
వసంత కాలానికి ఆహ్వానం పలుకగా
మన సంస్కృతి ప్రతిబింబింపగా
ఆనంద కేరింతల ఉత్సాహంతో
ప్రేమానురాగాల సౌభాగ్యాలు
వెల్లి విరియగా, శుభం కలుగగా
జనులందరి బతుకులు
పున్నమి వెన్నెల కావాలని కోరుకుంటూ
హెూళి మహెూత్సవ శుభాకాంక్షలతో..



రచన:
గడ్డం.శ్రీను
9951471459.

## కాన్ఫరెన్స్ హాలులో ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్ సమీక్ష సమావేశం

- మందమర్రి కాలరీ జనరల్ మేనేజర్ దేవేందర్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13**
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షతన జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్ యొక్క సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎం.డి ఖాదిర్, పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, సంబంధిత సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి13**





ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంట శాల, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేసవికాలంలో వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీ

- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13**

జాతీయ ఆరోగ్య సంస్థలో నూతనంగా మంజూరైన ఎం.ఎం.యు. యూనిట్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి నేరుగా ముఖాముఖి పద్దతిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 1 వైద్య అధికారి పోస్టుకు ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసి టి.ఎస్. మెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 1 నర్సింగ్ అధికారి పోస్టుకు బి.ఎస్సి, జి.ఎన్.ఎం. నర్సింగ్ కోర్స్ ధృవపత్రం, టి.ఎస్. మెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 1 లాబ్ టెక్నీషియన్ పోస్టుకు బి.ఎస్సి, ఎం.ఎల్.టి. డి.ఎం.ఎల్.టి., ల్యాబ్లో 2 సం ల అనుభవం, టి.ఎస్. పారామెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 1 పారామెడిక్ కమ్ అసిస్టెంట్ పోస్టుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10.30 గం.ల నుండి 19వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు కార్యాలయ పనివేళలలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు నిజ ధృవీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారి సంతకం చేసిన ధృవపత్రాల నకలు ప్రతులు స్వయంగా తీసుకురావాలని, జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్–1 బ్లాక్ మొదటి అంతస్తులో గల ఎఫ్–25లో గల జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. నోటిఫికేషన్, దరఖాస్తు ఇతర వివరాలకు జిల్లా అధికారిక వెబ్ సైట్ http://mancherial.telangana.gov.in లో, జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నోటీసుబోర్డులో ఉ ంచడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దివ్యాంగులు తప్పనిసరిగా యు.డి.ఐ.డి. పొందాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి13**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని దివ్యాంగులు తప్పనిసరిగా యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, ఆర్.ఎం.ఓ. భీష్మ లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మీ–సేవ ఆపరేటర్లకు సదరం నుండి యు.డి.ఐ.డి. బదిలాయింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సదరం సర్టిఫికెట్కు బదులుగా యు.డి.ఐ.డి. పొందేందుకు అర్హులు పోర్టల్ www.swavlambanacard.gov.in, మీ–సేవ కేంద్రాల ద్వారా వారి వివరాలు నమోదు చేసి యు.డి.ఐ.డి. కార్డు పొందాలని, ఈ విషయంపై గ్రామాలు, మండలాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి–2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి పత్రము పొందేందుకు యు.డి.ఐ.డి. పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన లబ్దిదారులకు యు.డి.ఐ.డి. కార్డు పోస్టు ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు అందించడం జరుగుతుందని, ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులు రాష్ట్రంలో ఫించన్లు, ఇతర ప్రయోజనాలను పొందే విధాలను వివరించారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకొని యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఓసిపి కాలరీ మేనేజర్ బదిలీ

- బదిలీపై వెళ్తున్న మేనేజర్ కు కాలువతో సత్కరించిన మందమరి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి13**

మందమర్రి ఏరియ, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మందమర్రి ఏరియా లో ని ఆర్కే ఓసిపి కాలరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సుదీర్ జక్కులవార్ ఈరోజు మందమరి ఏరియా నుండి GDK బి1 ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.ఎం జి.దేవేందర్, ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు, ఈ సందర్భంగా సుదీర్ జక్కులవార్ మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జనరల్ మేనేజర్ కార్యాలయం మరియు అన్ని గనుల, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

## హోలీతో పాటు..రంజాన్ శుక్రవారం

- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**

35 ఏళ్ల తర్వాత హోలీ పండుగ, రంజాన్ మాసములోని రెండవ శుక్రవారం ఒకే రోజు వచ్చాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. రెండు పండుగలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ సిటీ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి జోన్ లోని సున్నితమైన, ముఖ్యమైన ప్రాంతాలలో పికెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుని జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులకు కోరారు. అసాంఘిక శక్తులపై, వెగాబాండ్ లపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. రంగుల హోలీ తమ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామని సీవీ ఆనంద్, డీజీ కమిషనర్ ఆఫ్ పోలీసు తెలిపారు. భాగ్యనగర వాసులకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్ (అడిషనల్ సీపీ లా అండ్ ఆర్డర్), చైతన్య కుమార్ , జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు 60వ క్రీడా వార్షికోత్సవం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా సింగరేణి ఉద్యోగులకు 60 వార్షికోత్సవ క్రీడ పోటీలు నిర్వహించారు. బుధవారం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60వ క్రీడా వార్షికోత్సవం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్, ( ప్రెసిడెంట్ ఆఫ్ (WPS&GA) మందమర్రి ఏరియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి & ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి



తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు.అనంతరం మందమర్రి ఏరియా, కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులకు, క్రీడాకారులకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ



కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ సెక్రటరీ ఎ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియా, రమేష్ సీ.ఎం.ఓ ఏ.ఐ ప్రెసిడెంట్ మందమర్రి ఏరియా, మైత్రేయ బందు డి.వై.పి.ఎం (చీఫ్ కోఆర్డినేటర్ WPS &Ga MM Area), ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ కేకే క్రీడల గౌరవ కార్యదర్శి , WPS & Ga స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, శాఖ శ్రీను జనరల్ కెప్టెన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్రెడ్డి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13**




గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల జాబితా రూపకల్పనపై



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ లోగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు తమ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటరు జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ అంశాలపై సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశం తీరు తెలిసేలా వీడియో, ఫొటోలు కవరేజ్ చేయాలని, రిజిస్టర్లు నిర్వహించాలని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ సి.ఈ.ఓ. రాష్ట్ర వెబ్సైట్లో నమోదు చేయాలని తెలిపారు. పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6, 7, 8 లపై వివరించాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీలోగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ పూర్తి వివరాలు ఫొటోలు, వీడియోలతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో 1 వేయి 470 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, 2, 3 రోజులలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారి కె.వై.ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి

- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి13**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ ఐ లతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్., డిఐజి, సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క అధికారి మీ వ్యక్తిగత జీవితానికి, మీ సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలి. సిబ్బందితో మాట్లాడి దర్బార్ లాంటివి నిర్వహిస్తూ ఏదైనా సమస్యలు ఉంటే వారికి పెద్ద లాగా ఉండి పరిష్కరించాలి. క్రమశిక్షణ, నిబద్ధత తో కష్టపడి సరైన మార్గంలో విధులు నిర్వహించిన్నప్పుడు గుర్తింపు వస్తుంది తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు త్వరితగదిగిన స్పందించి



వ్యక్తిగతంగా సంఘటన ప్రాంతానికి వెళ్లాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నట్లయితే విలువైన సమాచారం అనేది దొరుకుతుంది . మంచి పని అనేది ఒకేసారి చేయడం కాకుండా నిరంతరం కొనసాగించాలి. మనం చేసే మంచి పని భవిష్యత్తు తరాలు గుర్తించేలా చేయాలి. ఏదైనా మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందన్నారు మొట్టమొదటిగా స్వీయ రక్షణ పాటించాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదు ఎవరైనా ఒకరు తోడుగా ఉండాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా సమయం వృధా చేయడం పెద్ద తప్పు అవుతుంది. మీ సంకల్ప, నిబద్ధత మీకు గౌరవాన్ని ఇస్తుంది.

# ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు, మహిళల పట్ల మర్యాదగా ఉండాలి

- సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం
- పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝూ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి13**

ఎదుటివారికి ఇబ్బంది కలిగించకుండ , మహిళల పట్ల మర్యాదగా ఉంటూ సంప్రదాయ పద్ధతుల్లో హెూలి జరుపుకుందామని రామగుండము పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిశోరే ఝూ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,




వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు రామగుండము పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు

## ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

- మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు
- రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం

**న్యూఢిల్లీ,మార్చి13( వెలుతురు):**

ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో మద్యం విధానం కేసులో సిసోదియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్ అరెస్టయ్యి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రైతులు ఆనందంగా ఉండేలా పథకాల అమలు
- సీతారామ ప్రాజెక్టుతో 3లక్షల ఎకరాలకు సాగునీరు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**ఖమ్మం,మార్చి13( వెలుతురు):**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా బేతుపల్లి, లంకాసాగర్ ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు చేరనున్నాయి. అలాగే, శ్రీరామ చంద్రుని కృపతో కొద్ది నెలల్లోనే గోదావరి జలాలను సాగు కోసం వినియోగించగలమని తెలిపారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య కోసం పిల్లలు స్కూల్స్‌కు సులభంగా వెళ్లగలిగే పరిస్థితి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'పంటలు లాభసాటిగా ఉండేలా హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలి. హార్టికల్చర్ చేయలేని స్థితిలో ఉంటే వరి పండించండి' అని సూచించారు. ఫామాయిల్ ధర గతంలో రూ.1200గా ఉండేదని, ప్రస్తుతం అది రూ.20,800కి పెరిగిందని తెలిపారు. అలాగే, ఉగాది నాటికి ఖమ్మం జిల్లాలోని కల్లూరు గూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఖమ్మం నుంచి రాజమండ్రికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగస్టు 15నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. 'నా మొట్ట మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి అభివృద్ధిలో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

# చదువుకోమని మిమ్మలను కొట్టలేం..తిట్టలేం

- అందుకే నాకు నేనే శిక్షించుకుంటున్నా
- గుంజీలు తీసి..విద్యార్థులకు క్షమాపణలు చెప్పిన టీచర్



**విజయనగరం, మార్చి13( వెలుతురు):**
ఈ రోజుల్లో పెద్దలు, పిల్లలు అనే తేడా లేకుండా.. స్మార్ట్‌ఫోన్లతో గడిపేస్తున్నారు.. టీవీలకు ఎగబడుతున్నారు.. అందేకాదు.. ఉపాధ్యాయుడు మంచి మాటలు చెబితే.. పట్టించుకోవడం తర్వాత సంగతి.. ఎదురు తిరగడం.. మరోవైపు.. మా పిల్లలపై మీరు వ్యవహరించిన తీరు సరిగా లేదంటూ.. పిల్లల తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులను తప్పుబడుతోన్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.. ఈ నేపథ్యంలోనే.. మీకు మేం ఏమీ చేయలేకపోతున్నాం.. అందుకే నన్ను నేనే శిక్షంచుకుంటున్నాను అంటూ.. ఉపాధ్యాయుడుచేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది..ఓ ఉపాధ్యాయుడు గుంజీలు తీయడం, పొర్లు దండాలు పెట్టడం వైరల్‌గా మారిపోయింది.. విజయనగరం జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బొబ్బిలి మండలం పెంటగ్రామలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ ఆవేదన ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. పిల్లలు ఏమీ చదవడం లేదని.. అక్షరం ముక్క కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆ ప్రభుత్వ టీచర్.. మీకు మేము ఏమీ చేయలేకపోతున్నందుకు నాకు నేనుశిక్షించుకుంటున్నానంటూ.. పిల్లలను క్షమాపణ కోరుతూ మేం ఏమి చేయలేం నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రస్తుత రోజుల్లో పిల్లలకు చదువు రాకపోతే వాళ్లకి బుద్ధి నేర్పే పద్ధతిలో మేం చెప్తే మా పైన అధికారులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటున్నారు.. మేం ఏమి చేయాలో తోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. మమ్మల్ని క్షమించండి అంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండం పెట్టారు.. స్టేజ్‌పై గుంజీలు తీశారు.. మీకు మేం ఏమీ చేయలేకపోతున్నందుకే ఈ విధంగా గుంజీలు తీసున్నానని పేర్కొన్నారు.. మేం కొట్టలేం.. తిట్టలేం.. ఏమీ చేయలేం.. మీ దగ్గర చేతకాని వారిలాగా చేతులు కట్టుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది.. అంటూ ఆ హెచ్‌ఎం చేసిన వ్యాఖ్యలు.. ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్నాయి.. దీంతో.. ఆ వీడియో కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది..

# అందరం కలిసి పిల్లలను బాగుచేద్దాం

- వైరల్ వీడియోపై రారా లోకేశ్ స్పందన



**అమరావతి, మార్చి13( వెలుతురు):**
విజయనగరం జిల్లాలో ఓ హెడ్మాస్టర్ విద్యార్థులకు స్టేజ్ పై నుంచి సాష్టాంగ నమస్కారం చేసి గుంజీలు తీసి.. క్షమాపణలు చెప్పిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది.. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు.. హెడ్మాస్టర్ చింత రమణ గారు పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని.. విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వచ్చింది. హెడ్మాస్టరు గారూ! అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు. వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణ చర్య ఆలోచన బాగుంది, అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషిచేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.. అంటూ మంత్రి నారా లోకేష్..ట్వీట్ చేశారు. కాగా, విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంటగ్రామలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ ఆవేదన ఇప్పుడు వైరల్‌గా మారిపోయిన విషయం విదితమే.. పిల్లలు ఏమీ చదవడం లేదని.. అక్షరం ముక్క కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆ ప్రభుత్వ టీచర్.. మీకు మేము ఏమీ చేయలేకపోతున్నందుకు నాకు నేనుశిక్షించు కుంటున్నానంటూ.. పిల్లలను క్షమాపణ కోరుతూ గుంఈలు తీసారు.

# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**మహబూబ్‌నగర్, మార్చి13( వెలుతురు):**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ–1, డీ–2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ–1, డీ–2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ–వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన బహుజన బిడ్డలకు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేసిన బిసి నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఐదుగురు బహుజన బిడ్డలే ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభసూచకమని బహుజన రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టని ఎమ్మెల్సీలుగా ఎన్నికైన నెల్లికంటి సత్యం,దాసోజు శ్రవణ్, విజయశాంతి శంకర్ నాయక్, అద్దంకి దయాకర్లకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు ఈ రోజు అన్ని పార్టీలు కూడా బహుజనులకే ఎమ్మెల్సీలుగా ఇవ్వడం హర్షించదగ్గ పరిణామమని ఇప్పటికైనా అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించి పార్టీ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, ఓయు జెఎసి చైర్మన్ బండి నరేష్, మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రోజా దేవి



**కూకట్ పల్లి వెలుతురు మార్చి 13 :**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా వారి నివాసంలో గురువారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి డివిజన్ మహిళా నాయకురాళ్లతో కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి..

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

**కూకట్ పల్లి మార్చి 13 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని ఆయా డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు విన్నవించారు. ఇందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఏవైతే అత్యవసరంగా అవసరమో వాటికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్...



**కూకట్ పల్లి మార్చి 13 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ప్రత్యేక హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని పాపమ్మ కాలనీ కి చెందిన సీనియర్ నాయకులు రాంచందర్ కుమార్తె జన్మదిన సందర్భంగా బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాంచందర్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమరాధన కార్యక్రమాన్ని యువనేత చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

# మాజీ మంత్రివర్యులు, జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
స్పీకర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో జగదీష్ రెడ్డి గారిని సభ నుండి సస్పెండ్ చెయ్యడాన్ని బిఆర్ఎస్వి నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదిస్తూ ,ప్రజల కోసం ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న శాసన సభ్యుని సస్పెండ్ చెయ్యడం సిగ్గు మాలిన చర్య.ప్రశ్నించే గొంతుకలను నొక్కలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెప్తారు. మీరు ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుంటే ,రాష్ట్ర వ్యాప్తంగా మీ మీద తిరుగుబాటు చేస్తామని హెచ్చరిస్తున్నం.

# మోడల్ స్కూల్లాలో సదుపాయాలు ఘోరం


\- బోసు పల్లి ప్రతాప్



**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 13:**
పార్టీ ఆదేశాలనుసారం ప్రభుత్వ స్కూళ్లలో మరియు మోడల్ స్కూల్ లలో ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించడానికి బిజెపి బృందం ఈరోజు ఆదిభట్ల మునిసిపాలిటీ పరిధిలోని బొంగులూరు మోడల్ స్కూల్లో కనీస వసతులను తనిఖీ చేయడానికి బిజెపి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ గారి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ సందర్శించడం జరిగింది ప్రజా ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం సమాజాన్ని తీర్చితే రేపటి పౌరులైన విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తి విఫలమైందని ప్రతాప్ గారు ఆరోపించారు మోడల్ స్కూల్ లలో విద్యార్థులకు ఉన్న ఇబ్బందులను సౌకర్యాలను బిజెపి బృందంతో కలిసి తెలుసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో పునగిరి పార్లమెంటు కో కన్వీనర్ ఏలిగపల్లి నారాయణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి బచ్చిగళ్ళ రమేష్ జిల్లా మీడియా కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు గజ్జల నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ గాంధీ నగర్ లో నీటి సమస్య ను పరిష్కరించిన రామన్ గౌడ్

- బస్తీ వాసుల హర్షం



**వెలుతురు, హిమాయత్ నగర్, మార్చి 13:**
హిమాయత్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లో నీళ్లు పరిశ్రభంగా రాకాపోవడంతో అక్కడున్న నాయకులు దయానంద్ హిమాయత్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ కు ఫోన్ సమాచారం అందించారు, స్పందించన జి రామన్ గౌడ్ అధికారులు డీజీఎం కృష్ణ మరియు శానిటేషన్ సుబ్బయ్య ని తీసుకువెళ్లి అక్కడ పరిశీలించడం జరిగింది అయితే అక్కడ ఉన్న ఒక వాల్వ్ కొద్దిగా మట్టి మరియు ఇతర దుమ్ము రావడంతో ప్రెషర్ కూడా తగ్గి కొద్దిగా పొల్యూషన్ అయినట్టు నీళ్లు రావడంతో దానిని వెంటనే శుభ్రపరిచి వాటర్ ని చెక్ చేస్తే పొల్యూషన్ ఏమాత్రం లేదని తేలడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తివాసులు పాల్గొన్నారు.

# పెన్షన్లపై మండలిలో చర్చ

- 2లక్షల వరకు తగ్గించారని తోట ఆరోపణ
- తిప్పికొట్టిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి, మార్చి13( వెలుతురు):**
ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగగా గురువారం మండలిలో ప్రశ్నోత్తరా సమయంలో సామాజిక పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై ఆసక్తికర చర్చ జరిగింది. వివిధ కారణాలతో పెన్షన్లను తొలగించారని, దాదాపు రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని వైసీపీ సభ్యులు తెలిపారు. వైసీపీ హాయంల 13 లక్షల వరకు కొత్త పెన్షన్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధీటైన సమాధానం ఇచ్చారు. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అంటూ మంత్రి గుర్తు చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల పెన్షన్లను కూడా తగ్గించేశారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వివిధ కారణాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు. పేదలకిచ్చే పెన్షన్ల విషయంలో భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ వాళ్ళెవరికి పని చేయవద్దని సీఎం చంద్రబాబే చెప్పారంటూ వ్యాఖ్యలు చేశారు. 14 వేల పెన్షన్లు తగ్గించినట్లు చెబుతున్నారని కానీ.. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే రెండు లక్షల పెన్షన్లు తగ్గించినట్లు అర్థం అవుతుందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇచ్చారా లేదా అని అడిగారు. వైసీపీ హయాంలో ఐదేళ్ళలో 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని రమేష్ తెలిపారు. పెన్షన్ల తొలగింపులో ఏ విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో దివ్యాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కండిషన్ పెట్టారని, 13 పాయింట్లు వెరిఫికేషన్ చేస్తున్నారని అరుణ్ పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇస్తూ.. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అని చెప్పుకొచ్చారు. 200 నుంచి 1000, 1000 నుండి 2000 చేసింది టీడీపీయే అని గుర్తుచేశారు. 3000 నుంచి 4000 రూపాయలకు పెంచింది కూడా కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. 13 శాతం జనాభాకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. 2019 నుంచి 2024 వరకూ 24 లక్షల పెన్షన్లు తగ్గించారు. 13 పాయింట్ వెరిఫికేషన్ తాము చేయడం లేదని స్పష్టం చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించామనేది అసత్యమన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షా ఎనభై వేల మంది చనిపోయారని తెలిపారు. 14 వేల పెన్షన్లు తొలగించిన వారిలో శాశ్వత వలసదారులే అధికంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకి పెన్షన్లు ఇచ్చారన్నారు. హెల్త్ పెన్షన్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చని తెలిపారు. కడప జిల్లాలో 3000పైగా దివ్యాంగుల పెన్షన్లున్నాయన్నారు. కలెక్టర్ వెర్గి÷ చేస్తే కేవలం 1300 మంది మాత్రమే అర్హులని తేలిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఇక ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారంటూ వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. 18 – 60 ఏళ్ళ మధ్యనున్న మహిళలకు నెలకి 1500 ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటి వరకూ ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో గుర్తించారా అని అడిగారు. ఎంత నిధులు అవసరం అవుతాయో లెక్కగట్టారా అని ప్రశ్నించారు. మంత్రి వర్గ ఉపసంఘం కాని అధికారుల కమిటీగాని వేశారా అని ప్రభుత్వాన్ని అడిగారు. దాదాపు కోటి మందికిపైగా లబ్ధిదారులు ఉన్నారని.. ఏడాదికి 32000 వేల కోట్ల నిధులు అవసరం అవుతాయని వరుదు కళ్యాణి చెప్పుకొచ్చారు.ఆడబిడ్డ నిధి బడ్జెట్ కోసం ప్రణాళికాబద్ధంగా వెళుతున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి కొంత సమయం కావాలని.. ఆడబిడ్డ నిధి పథకం కచ్చితంగా అమలు చేస్తామని మండలిలో మంత్రి స్పష్టం చేశారు.

# మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం

- స్పీకర్‌ను అవమానించారంటూ ఆందోళన
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్, మార్చి13( వెలుతురు):**
సభ మీ సొంతం కాదంటూ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం రచ్చకు దారి తీసింది. ఈ క్రమంలో మంత్రులు సభాపతితో భేటీ అయ్యారు. జగదీష్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని అందరూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ చైర్‌కు కొన్ని అధికారాలు ఉంటాయని, దీనిపై సీరియస్ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకుని జగదీష్ రెడ్డి స్పీకర్‌ను బెదిరిస్తున్నారని.. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఏడాదిలో ఏం చేయాలో చేసి తమ సత్తా చూపించామన్నారు. ఏం చేయబోతున్నమో కూడా చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకపోతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతామన్నారు. నిన్న ముఖ్యమంత్రి అక్షింతలు వేయడం.. ఈరోజు సభలో కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, 'సభ మీ ఒక్కరిదీ కాదు - సభ అందరదీ అని' జగదీష్ రెడ్డి అన్నారని, మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ పదం కాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీయదని.. సభను ఎందుకు వాయిదా వేశారో తెలీదని అన్నారు. కాంగ్రెస్ డిపెన్స్‌లో పడిందని, స్పీకర్‌ను కలిశామని, రికార్డు తీయాలని అడిగామన్నారు. దళితుడుని అగౌవరం పరిచే విధంగా జగదీష్ రెడ్డి మాట్లాడలేదన్నారు. 15 నిమిషాల అయినా వీడియో రికార్డు స్పీకర్ తెప్పించలేదని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని హరీష్ రావు అన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం

- టిటిడి ఉద్యోగుల అవినీతిపై సిట్ దృష్టి
- కేసును ఎసిబికి బదిలీ చేయాలని సిట్ దరఖాస్తు



**తిరుమల, మార్చి13( వెలుతురు):**
తిరుమల శ్రీ వారి భక్తులు పవిత్రంగా భావించే.. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ ఘటనలో టీటీడీ ఉద్యోగుల అవినీతిపై సిట్ దృష్టి సారించింది. ఇక, కల్తీ నెయ్యి కేసును ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని సిట్ బృందం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది .. అయితే, సిట్ నిర్ణయంతో టీటీడీ అధికారులో ఆందోళన మొదలైంది.. మార్కెటింగ్ విభాగంలో పనిచేసి అక్రమాలుకు పాల్పడిన అధికారులుపై చర్యలకు సిద్ధం అవుతోంది సిట్.. కల్తీ నెయ్యి కేసు విచారణను నెల్లూరు ఏసీబీ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలంటూ సిట్ అధికారులు తిరుపతి 2వ ఏడీఎం కోర్టులో పిటిషన్ వేశారు..తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న ఏఆర్ డెయిరీ నాణ్యత లేని నెయ్యిని సరఫరా చేసిందన్న ఆరోపణలపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రిమినల్ కేసులో స్థానిక 2వ ఏడీఎం కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే కాగా..సిట్ అధికారులు ఈ కేసును నెల్లూరులోని ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ ÷ల్ చేశారు. అయితే, నెయ్యి వినియోగం, నాణ్యత పరీక్షల అంశంలో టీటీడీ పరిస్థితి కాస్త ఇబ్బందిగా మారింది. ఇటీవల ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండటంతో, ప్రసాదాల తయారీకి సకాలంలో నెయ్యి అందించలేకపోతోంది. తిరుమల ల్యాబ్‌లోనే నెయ్యి నాణ్యతను వంద శాతం పరీక్షించే పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని టీటీడీ భావించింది. నూతన పరికరాలు కావడంతో సూక్ష్మస్థాయిలో పరీక్షించేందుకు అధిక సమయం పడుతున్నట్టు తెలిసింది. అయితే, కల్తీ నెయ్యి కేసు ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని సిట్ పిటిషన్ దాఖలు చేయగా.. వాదనలు విన్న కోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది.

# జగిత్యాలలో భారీ చోరీ

**జగిత్యాల మార్చి13( వెలుతురు):**
జగిత్యాల జిల్లా కోరుట్లలో దొంగలు రెచ్చిపోయారు. ఉదయం పూట రాంనగర్ కాలనీ లో తాళం వేసిన ఇంట్లో చొరబడి భారీ చోరీకి పాల్పడ్డారు. జ్యోతి అనే మహిళ ఉదయం తన కూతురు ఇంటర్మీడియట్ సెకండియర్ ఎగ్జామ్ కోసం వెళ్ళగాగ ఆమె బట్టల షాపుకు వెళ్ళింది. ఇంటికి తిరిగి వచ్చే సరికి డోర్ కు ఉన్న తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూసింది. ఇంట్లో ఉన్న 4 లక్షల నగదు రెండు తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంట్లోకి చొరబడిన వ్యక్తులు ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరిగా చేసి నాలుగు లక్షల రూపాయల నగదు ఎత్తుకెళ్లడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని విచారణ చేపట్టారు.

# సీఎం రేవంత్‌కు మతిభ్రమించింది

## - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి13( వెలుతురు):**
సీఎం రేవంత్‌రెడ్డికి మతి భ్రమించిందని, ఆయన ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్ట్రెచర్ మీద ఉన్నది కేసీఆర్ కాదు, నువ్వు.. అవును ముమ్మాటికీ 'నువ్వే' అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆర్ఎస్పీ అన్నారు. తన వినూత్న ఆలోచనాయుధాలతో తెలంగాణ సమాజానికి విముక్తి కల్పించి, మరో ప్రపంచం వైపు పరుగులు పెట్టించిన ఆ పోరాట యోధున్ని ఎదుర్కోలేక, కేవలం శాపనార్థాలు అనే స్ట్రెచర్ మీద తెలంగాణ లో తచ్చాడుతున్నది నువ్వు అని రేవంత్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. ప్రజలు ఇచ్చిన అరుదైన అవకాశాన్ని వారికోసం వినియోగించే ఇంగింత జ్ఞానం కూడా లేని అజ్ఞానివి నువ్వు. నీ లాంటి వారిని ఉంచాల్సింది సచివాలయం, శాసనసభల్లో కాదు, సైకోలుగా మారిన మనుషులను మార్చే మానసిక చికిత్సాలయాల్లో. కేసీఆర్‌కు మీకు పోలికే లేదు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఏదేమైనప్పటికీ.. నీ లాగా మార్చురీల భాష మాట్లాడే సంస్కృతి



బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు. కేసీఆర్ కూడా వాటిని ఎంకరేజ్ చేయరని నాకు మెల్లమెల్లగా అర్థమైతున్నది. నేను స్వయంగా చూసిన ఒక విషయం మీకు చెబుతా వినండి. కేసీఆర్ అధ్యక్షతన జరిగిన చాలా పార్టీ సమావేశాల్లో పాల్గొనే అవకాశం నాకు వచ్చింది. ఏ రోజు కూడా ఆయన మీ పేరు ఎత్తి, మీ ప్రస్తావన కూడా తేలేదు. వారి ప్రసంగాలన్నీ ఆద్యంతం తెలంగాణ ప్రజల అమాయకత్వం, ఆవేదన, వారి భవిష్యత్తు, ఇంకా అసంపూర్తిగా ఉన్న ఎన్నో కలలు, బీజేపీ-కాంగ్రెస్ విధానాల వల్ల తెలంగాణ ప్రజలకు అన్ని రంగాల్లో జరుగుతున్న నష్టం, బీఆర్ఎస్ పార్టీ పాటించాల్సిన వ్యూహం, ప్రజలకోసం చేయాల్సిన పోరాటం చుట్టే తిరిగేవి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కొంత మంది పార్టీ సీనియర్ సభ్యులు రాష్ట్రం అసమర్థుల చేతుల్లో పడ్డది అని అన్నపుడు, కేసీఆర్ వారిని వారించి "అలా మాట్లాడటం సరి కాదు, ప్రజాస్వామ్యం లో రేవంత్ రెడ్డితో సహా ఎవరికైనా ముఖ్యమంత్రి అయ్యే హక్కుంది, ప్రజల తీర్పును హుందాగా గౌరవించాలి, నిరంతరం వాళ్లను ఎడ్యుకేట్ చేయడమే మనం చేయాల్సిన పని" అని వారు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోయాను. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. రోజూ మీరు మీ యాంటీరూంలోకి ఒంటరిగా వెళ్లి అద్దం ముందు నిలబడి గట్టిగా మీ ప్రతిబింబంతో మీ సిగ్నేచర్ మార్చురీ భాష మాట్లాడండి. మీ ప్రతిబింబం నిజంగా నిజాయితీగా ఒప్పుకుంటే అదే భాష ముందు మీ కుటుంబంలో వాడండి.. మారండి లేదా ఆసుపత్రిలో చేరండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# తెలంగాణ ఆర్టీసీలో ఏం జరుగుతోంది

**హైదరాబాద్, మార్చి13( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం జరిగిన ఈ సంఘటన తెలంగాణ వ్యాప్తంగా చర్చకు కారణమైంది. తెలంగాణ ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా సజ్జనార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. విధి నిర్వహణలో ఎంతో నిక్కచ్చిగా ఉంటారని ఆయనకు పేరు ఉంది. సజ్జనార్ గతంలో వరంగల్ ఎస్పీగా పని చేసినప్పుడు ఇద్దరు అమ్మాయిల మీద ఓ దుండగుడు యాసిడ్ తో దాడి చేశాడు. ఆ తర్వాత రోజుల వ్యవధిలోనే బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా సజ్జనార్ చర్యలు తీసుకున్నారు. ఇక వెటర్నరీ డాక్టర్ పై జరిగిన సామూహిక హత్యాచారం గతంలోనూ సజ్జనార్ కీలక చర్యలు తీసుకున్నారు. ఈ రెండు ఘటనలు సజ్జనార్ ను తెలంగాణ ప్రజలకు దగ్గర చేశాయి. విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా ఉంటారు.. అవినీతికి తావు ఇవ్వరని సజ్జనార్ కు పేరుంది. కరోనా సమయంలో హైదరాబాద్ లోని ఓ కమిషనరేట్ కు సీపీ గా పనిచేస్తున్న సమయంలో సజ్జనార్ ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి.. అవసరమైన వారికి ప్లాస్మా అందేలా చేశారు. ఇక వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలకు పోలీస్ శాఖ తరపు నుంచి సహాయ సహకారాలు అందేలా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ.. సజ్జనార్ కు ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చింది. ఆయనను ఆర్టీసీ ఎండిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏడాది నుంచి



సజ్జనార్ ఆర్ టి సి ఎం డి గా సేవలందిస్తున్నారు. ఆర్టీసీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు ఆయన ఆలోచనలో నుంచి పుట్టుకు వచ్చినదే. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల ఆర్టీసీపై భారం భారీగా తగ్గుతున్నది. అయితే అటువంటి సజ్జనార్ అవినీతికి పాల్పడ్డారంటూ మంగళవారం ఆర్టీసీలోని కొంతమంది ఉద్యోగులు వినూత్న నిరసనకు దిగడం సంచలనగా మారింది.సజ్జనార్ అవినీతికి పాల్పడ్డారంటూ ఉద్యోగులు తొమ్మిది పేజీలతో కూడిన లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పంపించారు. అయితే దీనిపై ఆర్టీసీ వెంటనే స్పందించింది. ఆర్టీసీ లో పనిచేస్తున్న కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ గార్డులు సంస్థ నిబంధనలకు వ్యవహరించారట. దీనిపై ఫిర్యాదులు రావడంతో సజ్జనార్ వేగంగా చర్యలు చేపట్టారట. ఆరోపణలు నిజమని తేలడంతో 400 మందిని ఉద్యోగాలలో నుంచి తొలగించారట. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారు మొత్తం మంగళవారం నిరసనకు దిగారు. ఏకంగా సజ్జనార్ పై అవినీతి ఆరోపణలు చేశారు. మరోవైపు ఆర్టీసీ సంస్థ కూడా తొలగించిన ఆ 400 మంది ఉద్యోగులకు సంబంధించిన కీలక వీడియోలను విడుదల చేసింది. దీంతో ఈ వ్యవహారం ఒక్కసారిగా రంజుగా మారింది. సజ్జనార్ ఇప్పటివరకు ఎన్నో చోట్ల పని చేశారు. ఎక్కడ కూడా అవినీతి ఆరోపణలు రాలేదు. ఆడపిల్లలపై దాడులకు పాల్పడే వ్యక్తులపై సజ్జనార్ కఠినంగా వ్యవహరించారు. అటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూశారు. ఇక శాంతి భద్రతలను కాపాడే విషయంలో సజ్జనార్ ఏమాత్రం రాజీ పడేవారు కాదు. అయితే అటువంటి వ్యక్తిపై ఉద్యోగులు ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. మరి ఈ సంఘటన ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# ఫ్యూచర్ సిటీ పరిధిలోకి 56 గ్రామాలు

**హైదరాబాద్, మార్చి13( వెలుతురు):**
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర విస్తరణపై ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సిద్ధమైంది. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో 30 వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని అభివృద్ధి చేయనున్నారు. తాజాగా.. ఫ్యూచర్ సిటీ కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరిట కొత్త సంస్థను రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 7 మండలాల పరిధిలోని 56 రెవెన్యూ గ్రామాలతో ఎఫ్ సీడీఏ పరిధిని డిసైడ్ చేశారు. ఈ అథారిటీలో సీఎం ఛైర్మన్‌గా, మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పరిశ్రమలు, ఐటీ వాణిజ్య శాఖ మంత్రులు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. సీఎస్ ఫైనాన్షియల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, పరిశ్రమలు, ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మున్సిపల్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, పర్యావరణ, అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ, %ు+××జ% మేనేజింగ్ డైరెక్టర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ డీటీసీపీ సభ్యులుగా ఉంటారు. అథారిటీ కమిషనర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ బుధవారం (మార్చి 12) ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ ఓటర్ రింగు రోడ్డు అవతల ఉన్న ప్రాంతాలు.. ముఖ్యంగా శ్రీశైలం నేషనల్ హైవే-నాగార్జునసాగర్ హైవేకు మధ్య ఉన్న ప్రాంతాలను ఫ్యూచర్




సిటీ పరిధిలోకి తీసుకొచ్చారు. ఫ్యూచర్‌సిటీ పరిధిలోకి వచ్చే 36 గ్రామాలు గతంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా వాటిని ఎఫ్‌సీడీఏకు బదిలీ చేశారు. ఎఫ్ సీడీఏ పరిధిలోకి మొత్తంగా 7 మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలను చేర్చుతూ గెజిట్ విడుదల చేశారు.

కందుకూరు మండలం: దాసర్లపల్లి, అన్నోజిగూడ, దెబ్బడగూడ, గూడూర్, గుమ్మడవల్లె, కందుకూరు, కొత్తూర్, గఫూర్‌నగర్, లేమూర్, మాదాపూర్, మీర్‌ఖాన్‌పేట, మొహమ్మద్ నగర్, ముచ్చర్ల, పంజాగూడ, రాచలూర్, సర్వారావులపల్లె, తిమ్మాయిపల్లె, తిమ్మాపూర్

ఇబ్రహీంపట్నం మండలం: కప్పపహాడ్, పోచారం, రామ్‌రెడ్డిగూడ, తులేకలాన్, తుర్కగూడ, ఎలిమినేడు, ఎర్రకుంట, తడ్లకల్వ

యాచారం మండలం: చౌదరిపల్లి, గున్‌గల్, కొత్తపల్లి, కుర్మిద్ద, మేడిపల్లి, మల్కాజిగూడ, మొగుళ్లవంపు, నక్కర్త, నానక్‌నగర్, నంది వనపర్తి, నజ్దిక్ సింగారం, తక్కెళ్లపల్లి, తాటిపర్తి, తులేఖుర్ద్, యాచారం, చింతపట్ల, నల్లవెల్లి.

కడ్తాల్ మండలం: చెర్లికొండపట్టి కల్వకుర్తి, చెర్లికొండపట్టి పడ్కల్, ఏక్‌రాజ్‌గూడ, కడ్తాల్, కర్కాల్ పహాడ్, ముద్విన్

ఆమన్‌గల్ మండలం: కోనాపూర్, రామనూతుల

మహేశ్వరం మండలం: , మొహబ్బత్‌నగర్, తుమ్మలూర్

మంచాల మండలం: ఆగపల్లి, నోముల, మల్లికార్జునగూడ

కాగా, ఈ గ్రామాలకు మహర్దశ పట్టనుంది. ప్రస్తుతం పల్లెలుగా ఉన్న ఈ గ్రామాలు పట్టణాలుగా మారనున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి జరగనుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. హైదరాబాద్‌కు 60 కి.మీ దూరంలో ఉన్న యాచారం మండలం నల్లవెల్లి లాంటి గ్రామంలో ప్రస్తుతం ఎకరం రూ. కోటి వరకు ఉండగా.. ఆ ధర మరింత పెరగనుంది. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు రానున్నాయి.

# రాములమ్మ ఎంట్రీతో ఇబ్బంది తప్పదా...


**మెదక్,మార్చి13( వెలుతురు):**
తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీల ఎంపిక కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా పరిస్థితి మారిందట. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎంపికలో అధిష్టానం ఒకటి తలిస్తే..జరుగుతున్నది మాత్రం మరొకటి అన్నట్లుగా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాస్త బలహీనంగా కాంగ్రెస్ పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు విజయశాంతికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందట కాంగ్రెస్ పార్టీ.గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌కు ఏడు స్థానాలు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పర్ఫామెన్స్ చాలా వీక్‌గా అనిపించిందట. దీంతో అక్కడ పార్టీని బలోపేతం చేయడం కోసమే..గతంలో మెదక్ ఎంపీగా పనిచేసిన విజయశాంతిని శాసనమండలికి సెలెక్ట్ చేశారట కాంగ్రెస్ పెద్దలు.ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం విజయశాంతిని ఎమ్మెల్సీగా సెలెక్ట్ చేస్తే..అక్కడ పార్టీ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మెదక్ జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఇక ఇప్పుడు విజయశాంతి ఎంట్రీతో కొత్త గ్రూపు ఫామ్ అయ్యిందనే చర్చ జరుగుతోంది.విజయశాంతి పేరు ప్రకటన వెలువడగానే మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా చూసి షాక్ కు గురయ్యానని కామెంట్స్ చేశారు. అయితే విజయశాంతి అంటే ఉమ్మడి మెదక్ జిల్లాలోని సీనియర్లకు ఏమాత్రం గిట్టదట. మంత్రి దామోదర రాజనర్సింహాకు విజయశాంతికి మధ్య ఏమాత్రం పొసగదట. ఇక జగ్గారెడ్డి, విజయశాంతి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుందనే టాక్ ఉంది.ఎమ్మెల్సీగా విజయశాంతి ఎంపికే చర్చకు దారితీస్తుంటే..మరో ప్రచారం ఆసక్తి రేపుతోంది. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో విజయశాంతికి ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది. ఇదే



గనుక జరిగితే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేలా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీనియర్ నేత దామోదర రాజనర్సింహాకు.. విజయశాంతికి మధ్య గ్యాప్ ఉందట.ఇక విజయశాంతికి మంత్రిగా అవకాశం ఇస్తే.. దామోదర రాజనర్సింహ హవా తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. విజయశాంతి కేంద్రంగా కొత్త గ్రూప్ ఏర్పడి మరింత రచ్చ జరిగే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లా విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఒకటి తలిచి రాములమ్మకు అవకాశం ఇస్తే.. భవిష్యత్‌లో జరిగేది మాత్రం అందుకు భిన్నంగా ఉండబోతుందట.మాజీ సీఎం కేసీఆర్ సొంత జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయోగం.. బూమరాంగ్ అవుతోందన్న టాక్ వినిపిస్తోంది. రాములమ్మ రాకతో మెదక్ జిల్లా కాంగ్రెస్‌లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయో చూడాలి మరి.

## అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్?

### ఆఆ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన






మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.



## కిల్లర్ హీరోయిన్‌కు కర్ణాటక స్టేట్ అవార్డు

తెలుగులో వరుస చిత్రాలతో తన సత్తాను చాటుతోంది కన్నడ నాయిక జ్యోతి పూర్వజ్. ఆమె ప్రస్తుతం సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కిల్లర్' లో నటిస్తోంది. విశేషం ఏమంటే ఆమె నటించిన కన్నడ చిత్రం 'వర్ణపతల' కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డులో రెండవ ఉత్తమ చిత్రంగా నిలచించింది. ఈ అవార్డు రావడం పట్ల జ్యోతి పూర్వజ్ హర్షం వ్యక్తం చేయగా, 'కిల్లర్' టీమ్ ఆమెను అభినందించింది. 'శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ ప్రస్తుతం కిల్లర్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి దీనిని నిర్మిస్తున్నారు. 'కిల్లర్' పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.




## అమీర్‌ఖాన్ ఇంటికి వెళ్లిన సల్మాన్, షారూఫ్ ఖాన్‌లు



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మార్చి 14న తన 60వ పుట్టినరోజును జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ప్రీ బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు సినీ ప్రముఖులు. అయితే ఆమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు గుర్తుండిపోయే విధంగా ఉండేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ అతడికి కలిసినట్లు తెలుస్తుంది. బుధవారం రాత్రి ఆమీర్ ఖాన్‌ని కలిసి అతడి ఇంటినుంచి బయటకు వస్తున్న సల్మాన్, షారుఖ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒక వీడియోలో సల్మాన్ ఖాన్ అమీర్ ఇంటి నుండి బయటకు వస్తున్నట్లు కనిపించగా.. ఇందులో అమీర్ ను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు సల్మాన్. ఇంకో వీడియోలో షారుక్ వెళ్లబోతుండగా.. ఆమీర్ షారుక్ ముఖంని కవర్ చేసుకోమని చెప్పడం.. షారుఖ్‌ని సెక్యూరిటీ సిబ్బంది కవర్ చేయడం చూడవచ్చు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలను మీరు చూసేయండి. సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికందర్ సినిమాలో నటిస్తుండగా.. ఆమీర్ సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. షారుఖ్ ప్రస్తుతం కింగ్ అనే ప్రాజెక్ట్‌లో నటిస్తున్నట్లు సమాచారం.

## రాములమ్మకు సొంతకారు కూడా లేదట..?

సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టిన విజయశాంతి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా ఆమె దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. కోట్లు ఆస్తులున్న విజయశాంతికి సొంత కారు లేదని డాక్యుమెంటేషన్‌లో పేర్కొండడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఎందుకంటే స్టార్ యాక్టర్స్ అంటే లగ్జరీ కార్లు గుర్తుకొస్తాయి. మరి స్టార్ హీరోయిన్ గా దాదాపు 30 ఏళ్ళు సినీ కెరీర్ లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న విజయశాంతి లేడీ అమితాబ్ గా, లేడీ సూపర్ స్టార్ గా ఖ్యాతిగాంచారు. సినీ కెరీర్ పీక్ స్టేజ్ లో ఉండగానే రాజకీయాల్లో అడుగు పెట్టి.. తెలంగాణ తల్లి అనే పార్టీని స్థాపించి తర్వాత తన పార్టీని బిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసింది. బీజేపీ, బీఆర్ఎస్ లో పని చేసిన విజయశాంతి 2023 ఎన్నికల వేళ కాంగ్రెస్ గూటికి చేరింది. ఇప్పుడు చివరి నిమిషంలో ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్నారు. సినీ నటి, నిర్మాత, రాజకీయ నాయకురాలు అయిన విజయశాంతి 30 సంవత్సరాల సినీ కెరీర్ లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో సుమారు 180 సినిమాల్లో నటించారు. కర్తవ్యం సినిమాలో విజయశాంతి నటనకు గానూ జాతీయ సినిమా ఉత్తమ నటి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సీనియ నటి , రాజకీయ నేత దగ్గర కనీసం కారు కూడా లేదని తెలిసి ఆశ్చర్యపోతున్నారు. విజయశాంతి , శ్రీనివాస్ ప్రసాద్ దంపతుల దగ్గర ఉన్న మొత్తం స్థిరాస్తుల విలువ రూ. 115 కోట్లు.

### స్థిరచరాస్తుల విలువ ఎంత అంటే

హైదరాబాద్, చెన్నై లో ఉన్న భూముల గురించి తెలుపుతూ.. విజయశాంతి పేరు మీద 67.5 కోట్ల విలువ చేసే భూములున్నాని.. తన శ్రీనివాస్ ప్రసాద్ పేరు మీద రూ. 45 కోట్లు విలువ చేసే భూములు ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాదు ఈ లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పేరు మీద బ్యాంక్‌లో కోటి రూపాయలు డిపాజిట్ ఉన్నట్లు 2 కిలోల బంగారు నగలు ఉన్నాయని.. వాటి విలువ సుమారు కోటీ 98 లక్షలు ఉంటుందని వెల్లడించారు. తన దగ్గర నగదు 5 లక్షల 92 వేలు ఉన్నాయని.. తన శ్రీనివాస్ ప్రసాద్ దగ్గర 30 వేల నగదు ఉన్నాయని పేర్కొన్నారు.



## ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?




21 సలార్ రీరిలిజ్...అప్పుడో బుక్ అయిపోయిన టికెట్స్ కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.

## ఎన్టీఆర్ ధరించిన గడియరం ధర ఎంతో తెలుసా..?

జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయోగించి తయారు చేయబడింది. రిచర్డ్ మిల్లె కంపెనీ ఒక గడియారాన్ని నిర్మించడానికి 2800 గంటలు పట్టిందని చెబుతుంది. ఈ గడియారం చాలా సంక్లిష్టమైన యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్మించబడిందని, దీనిని రూపొందించడానికి చాలా మంది అత్యుత్తమ ఇంజనీర్లు, డిజైనర్లు వందల రోజులు పనిచేశారని కంపెనీ చెబుతోంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2' సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ఆయన హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నారు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమాలో నటించనున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత ఆయన 'దేవర 2' సినిమా చేయడం ప్రారంభిస్తారు.



## చాహల్‌తో డేటింగ్‌పై మహ్‌వశ్ పోస్ట్



డాన్సర్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం టీమ్ ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్, రేడియో జాకీ మహ్‌వశ్‌తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫి ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడం వలన ఈ వార్తలకు బలం చేకురింది. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే మహ్‌వశ్ పెట్టిన ఒక పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఇన్‌స్టా వేదికగా మహ్‌వశ్ స్టోరీ పెడుతూ.. రీసెంట్‌గా తనకు బెస్ట్ ఇన్‌ఫ్లూయెన్సర్ అవార్డు రావడంపై స్పందించింది. "నేను ఈ స్థాయికి చేరడం చూస్తే చిన్నప్పటి మహ్‌వశ్ ఎంతో సంతోషిస్తుంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఎలాంటి తప్పులు చేయకుండా, అసత్యాలను లెక్కచేయకుండా, మనం మన పనిని నిజాయితీగా చేస్తూ ముందుకు వెళ్లాలి." అంటూ రాసుకోచ్చింది. అయితే డేటింగ్ రూమర్స్ వస్తున్న వేళ మీడియాకు కౌంటర్‌గా మహ్‌వశ్ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తుంది.

## మోహన్‌బాబుపై సంచనల ఆరోపణలు

ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి నటుడు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ శివారు జల్‌పల్లి గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని.. దాన్ని నిర్మాత మోహన్‌బాబు బలవంతంగా లాక్కున్నారన్నది చిట్టిమల్లు వాదన. ఆ గెస్ట్‌హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అనాథ ఆశ్రమానికి లేదంటే మిలటరీకి అప్పగించాలని డిమాండ్ చేశాడు. అలాగే మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాడు. చిట్టిమల్లు ఆరోపణలపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య ఆస్తిని మోహన్‌బాబు లాక్కున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని లెటర్ రిలీజ్ చేశారు. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. పాతికేళ్లుగా రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని.. తమ మధ్య ఎ లాంటి వివాదాలు లేవన్నారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తామంతా ఒకే కుటుంబంగా ఉంటామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు వెంటనే ఆపాలని లేఖలో కోరారు రఘు.



## కామదహనంపై తమిళుల వింత ఆచారం

*మధురలో ప్రత్యేక పూజలు*



**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**
మనిషిని మహానీయుడిగా మార్చే మహ 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషి మనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషలలో మహానీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తర ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోళీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మధుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు. అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.

## పేదలకు టిడ్కో ఇళ్లు కేటాయించండి

- అసెంబ్లీలో ప్రస్తావించిన పలువురు సభ్యులు
- 7లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు మంజూరు ఇచ్చామన్న నారాయణ



**అమరావతి,మార్చి13( వెలుతురు):**
టిడ్కో ఇళ్లపై అసెంబ్లీ వేదికగా మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు .. అసెంబ్లీలో టిడ్కో ఇళ్లపై క్వశ్చన్ అవర్‌లో సభ్యులు ప్రశ్నలు వేశారు.. బ్యాంక్ లోన్ కట్టలేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారన్న ఆవేదిన వ్యక్తం చేశారు సభ్యులు మాధవి రెడ్డి.. కొండబాబు.. సింధూర రెడ్డి.. జోగేశ్వర రావు.. లబ్దిదారులకు వెంటనే టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సభ్యులు కోరారు.. వడ్డీలు కట్టలేక.. అటు అద్దె ఇళ్లల్లో ఉండలేక ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు.. ఇక, సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి నారాయణ.. టిడ్కో ఇళ్లపై క్లారిటీ ఇచ్చారు. 7 లక్షలకు పైగా ఇళ్లు టిడ్కోలో మంజూరు అయ్యాయి. 4 లక్షలకు పైగా ఇళ్లకు టెండర్లు పిలిచాం.. వాటిలో గత ప్రభుత్వం కొన్ని ఇళ్లు రద్దు చేసిందని మండిపడ్డారు మంత్రి నారాయణ.. కేవలం గత ప్రభుత్వం 57 వేల ఇళ్ల నిర్మాణం చేసింది.. టిడ్కో ఇళ్లలో మంచి సౌకర్యాలు ఉన్నాయి. రోడ్లు. పార్కులు. స్కూళ్లు.. షాపింగ్ కాంప్లెక్స్ ఇలా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అప్పట్లో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల దగ్గర ఎకనామిక్ ఆక్టివిటీ ఉండాలన్నారు.. 2 ఎకరాలు టిడ్కో ఇళ్ల కాంప్లెక్స్ దగ్గర ఉంచితే అది కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వానికి ఎ÷-లానింగ్ లేదు.. ఇల్లు ఇవ్వకుండానే లోన్ తీసుకున్నారు. 77 వేల మందిపై గత ప్రభుత్వం లోన్ తీసుకుని ఇళ్లు ఇవ్వలేదు.. ప్రస్తుతం ప్రభుత్వం 140 కోట్లు బాంక్ లోన్ కట్టాలి. కొన్ని ఇళ్లను రద్దు చేసి వేరేవారికి గత ప్రభుత్వం ఇచ్చింది. వీటికి సంబంధించి కూడా మార్పులు చేస్తాం అని మంత్రి నారాయణ అన్నారు.

## టిడిపి తిరుపతి వారాధి హత్యను ఛేదించిన పోలీసులు

**మదనపల్లి, మార్చి13( వెలుతురు):**
అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ముదినేనివ్వడెప్లలెలో ఈ నెల 2వ తేదీన జరిగిన తెలుగుదేశం పార్టీ నేత తిరుపతి వారాధి (77) హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగిన రోజు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఆ ఘటనపై ఆరా తీశారు. నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలి మంత్రి రాంప్రసాద్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. దీంతో, పోలీసులు ఎట్టకేలకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. సంబేపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన తిరుపతి వారాధి (77) కొన్నేళ్ల క్రితం ముదినేనివ్వడెప్లలె కు వచ్చి స్థిరపడ్డారు. అయితే, గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులు చేసి పెడుతూ వస్తుండేవారు. ఇటీవల ఉపాధి హామీ పథకం కింద 5 లక్షల పనులు చేయించేందుకు కాంట్రాక్టు పనులు దక్కించుకున్నారు. రహదారి నిర్మాణానికి మరో 49 లక్షల విలువైన పని వచ్చిందని స్థానికులకు చెప్పారు. దీంతో అదే గ్రామానికి చెందిన మదనపల్లి చిన్నికృష్ణ, బంగారువాండ్లప్లలెకు చెందిన యోగానందరెడ్డి అలియాస్ ఆనంద్ రెడ్డిలు కాంట్రాక్టు పనుల కోసం పోటీ పడడమే కాకుండా ఎక్కడ నుంచో వచ్చి తమ గ్రామంలో పెత్తనం చెలాయిస్తున్నాడని వారు తిరుపతి వారాధి పై ద్వేషం పెంచుకున్నారు. ఈ నెల 2వ తేదీన మల్లూరమ్మ గుడి వద్ద వేప చెట్టు కింద తిరుపతి వారాధి నిద్రిస్తుండగా చిన్నికృష్ణ, ఆనంద రెడ్డిలు కలిసి బండరాయితో కొట్టి చంపినట్లు తమ విచారణలో తేలిందని రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, ఎస్ఐ భక్తవత్సలం వివరించారు. హత్య కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు.

# విజయసాయి మొన్నటి వరకు కోటరీలోనే ఉన్నారు

- రాజకీయ నేతలకు కోటరీలు లేవని చెప్పగలమా
- విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ గుడివాడ అమర్‌నాథ్



**అమరావతి,మార్చి13( వెలుతురు):**
జగన్మోహన్ రెడ్డి కోటరీ అంటే వైసీపీ కార్యకర్తలు మాత్రమేనని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీలో కోటరీ ఉండదో చెప్పాలి.. అది ప్రతీ వ్యవస్థలో భాగం.. మొన్నటి వరకు కోటరీలో వున్న సాయిరెడ్డి వ్యాఖ్యలను ప్రజలు హర్షించరని ఫైర్ అయ్యారు.. విజయసాయిరెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. విజయసాయిరెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన.. మొన్నటి వరకు సాయిరెడ్డి చెప్పిన పూజారుల్లో ఆయన ఒకరు కదా అని ప్రశ్నించారు.. విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత వ్యవసాయం కాదు రాజకీయం చేస్తారనేది అర్థం అయ్యిందన్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన తర్వాత ఇంత కంటే గొప్పగా మాట్లాడతారని భావించలేం అంటూ సాయిరెడ్డిపై సెటైర్లు వేశారు మరొకరి మీద ప్రేమ పుడితేనే మనసులు విరిగిపోతాయి.. రాజీనామా తర్వాత ఇక ఏ రాజకీయ పార్టీలో చేరనని చెప్పిన మాటలకు నిన్నటి వ్యాఖ్యలకు తేడా కనిపించిందన్నారు. 2024లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి వుంటే ఇప్పుడు వెళ్లిపోయిన వాళ్లు.. ఎలాంటి వ్యాఖ్యలు చేసేవాళ్లు.. ఈ విధంగా స్పందించే వాళ్లా..? అని నిలదీశారు.. ప్రతీ మంగళవారం అప్పులు చెయ్యడం కోసం బటన్ నొక్కుతున్నారు.. తప్ప ప్రజలకు మేలు చేసేందుకు మాత్రం చంద్రబాబుకు చేతులు రావడం లేదన్నారు.. ఎన్నికల కోడ్ కారణంగా మా ప్రభుత్వం హయంలో విద్యాదీవెన ఒక్క క్వార్టర్ మాత్రమే పెండింగ్ వుందని అన్నారు. 4 వేల 500 కోట్లు తక్షణం విడుదల చెయ్యాలని తల్లిదండ్రులు, విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో అధికార, విపక్షలతో పాటు ప్రభుత్వ పక్షం అనే టీమ్ ఒకటి తిరుగుతోంది.. అటువంటి బ్యాచ్ లకు అధికారంలో ఉన్న వాళ్లు తప్ప రాజకీయాలతో సంబంధం ఉండన్నారు.. ఇక, కాకినాడ సీ పోర్టు పై ఎటువంటి విచారణ అయిన చేసుకోవచ్చు.. కానీ, వ్యక్తిగత ప్రతిష్టలను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.

# అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు
- సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**
అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

### కేటీఆర్ హుందగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్



కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

### సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్‌రావు మాటలు : బీర్ల ఇల్లయ్య

హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు



విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. 'మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

### సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి



ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు. 15 నెలల స్కాంగ్రెస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చూపెట్టారు కేసీఆర్ అని అన్నారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. వందల మంది ఎల్ఓపీ లీడర్లు అయ్యారు కానీ ఎవరు కూడా చావును కోరుకోలేదన్నారు. మొరిగే కుక్కలు మొరుగుతూనే ఉంటాయని.. కొండను చూసి కుక్కలు మొరిగితే కొండకు చేటా అని అన్నారు. 'కేసీఆర్ చావాలని నువ్వు కోరుకుంటున్నావు. కానీ కేసీఆర్ చచ్చే వ్యక్తి కాదు తెలంగాణను చావు నోట్లో తలపెట్టి తెచ్చిన వ్యక్తి కేసీఆర్. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా.. ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తర్వాత అయ్యేవాడా. నీకు రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ అనే విషయం గుర్తు పెట్టుకో' అని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు పెడుతున్న శాపనార్థాలకు కుక్క చావు చచ్చేది రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతులు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. 'నువ్వు సక్కగా పాలన చేస్తే జర్నలిస్టులు రైతులు నిన్ను తిట్టేవారు కాదు కదా. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి' అంటూ పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### రేవంత్ అలా మాట్లాడటం సబబు కాదు : గంగుల కమలాకర్




తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పట్ల సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు కరెక్టు అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. '2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. నిన్ను ఒక సీఎంగా చూస్తున్నాం. తెలంగాణ సీఎం అని రేవంత్ రెడ్డి అనుకుంటే పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. ఒక తండ్రిలాగా ఉన్న కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు. తెలంగాణ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి' అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

## కావాలనే కాంగ్రెస్ నాయకుల రాద్ధాంతం

*జగదీశ్‌రెడ్డి మాటలను వక్రీకరించే యత్నం : తలసాని*

**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**
అసెంబ్లీలో అందరికి సమాన హక్కులు ఉంటాయన్న జగదీశ్‌రెడ్డి మాటలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరిస్తూ, అనవసర రాద్ధాంతానికి తెర తీస్తున్నారని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ సభ్యులే స్పీకర్‌ను అవమానించినట్లుగా మాట్లాడుతున్నారని, ఆ పార్టీ నేతల మాటలు విచిత్రంగా ఉన్నాయని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. స్పీకర్ అంటే తమకు అపారమైన గౌరవం ఉందన్నారు. కేసీఆర్‌కు ఛాంబర్ లేకుండా చేసినా తాము భరించామని.. పీఏసీ చైర్మన్ మాకు వచ్చేదైనా వారే గుంజుకున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ స్ట్రెచర్‌పై ఉన్నారని, మార్చురీకి వెళ్తారని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఎదుటివారి చావు కోరుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. గడ్డం ప్రసాద్ గౌరవప్రదమైన పోస్టులో ఉన్నారన్నారు. ఆయనను వ్యక్తిగా చూశామని, ఆయన కులం, మతం చూడలేదన్నారు. తాము సభకు రావొద్దని అనుకుంటున్నారా?.. చెబితే తాము ఆలోచిస్తామన్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు.



సభలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారని, సభలో అందరూ సమానమే అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. తాము స్పీకర్‌ని అమానించలేదన్నారు. నిన్న రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను డైవర్ట్ చెయ్యడానికి ఇవన్నీ మాట్లాడుతున్నా రన్నారు. రైతులకి ఇచ్చిన హామీలు ఏమి అమలు చేశారు.. హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించినందుకు మా గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లోనూ మమ్ములను మాట్లాడకుండా చేసే కుట్ర చేస్తున్నారన్నారు. ఒక్కరూ కాదు 20 మంది ఎమ్మెల్యేలు మంది ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com